17వ

# సూర్య

అనంతపురం | శ్రీ సత్యసాయి

గురువారం | 14 మార్చి 2024 | పేజీలు 11

### ఎన్నికల ప్రచారంలో
# దూసుకెళ్తున్న
## అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**
ఎన్నికల ప్రచారంలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపుతో కళ్యాణదుర్గం ఉమ్మడి తెలుగుదేశం జనసేన అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు దూసుకు వెళ్తున్నారు. బుధవారం కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని కళ్యాణదుర్గం మండలం మల్లికార్జునపల్లి గ్రామంలో ఆయన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేశారు. తెలుగుదేశం జనసేన పార్టీలో ఉమ్మడి అభ్యర్థిగా తనకు అవకాశం వచ్చిందని ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించేం దుకు ప్రజల మద్దతు తనకు అవసరమని ఆయన తెలియజేశారు. ప్రజలంతా అండగా నిలబడి తనకు అవకా



శం కల్పించాలని కోరారు. ప్రజలతో మమేక మౌతూ ఆప్యాయంగా పలకరిస్తూ ఆయన ఎన్నికల ప్రచారాన్ని హెూరెత్తించారు. ఆయనకు పెద్ద ఎత్తున ప్రజా మద్దతు కూడా అదే విధంగా లభించింది. ప్రజల కోసం ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం ప్రజల మద్దతు అవసరమని తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడి ప్రాంత ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.



### ఎన్నికలకు అన్ని
## విధాలా సంసిద్ధం

**వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకి వివరించిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

03

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**
విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి బుధవారం ఎన్నికల సంసిద్ధత, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు.

### సూపర్
# ఈ పోలీస్ బాస్..!



ఎవరైతే నాకేంటి... ఖద్దరు నేత నా వెంటుంటే అన్నీ నా కాళ్ళ దగ్గరికే.. ఉన్నతాధికారులైనా నాకు సలాం చేయాల్సిందే. నేను ఎన్నేళ్లు ఉండాలనుకుంటే అక్కడ అన్నేళ్లు విధులు నిర్వహిస్తా, నేను రాసుకుందే చట్టం.. చేసే విధులే శాసనం అనే స్థాయికి పోలీస్ శాఖలో ఓ హెడ్ కానిస్టేబుల్, అధికారి కన్నా పెద్దగా ఎదిగిపోయాడు.

**అనంతపురం, తాడిపత్రి రూరల్, మేజర్ న్యూస్**

03

- కొన్నేళ్లుగా ఒకే చోటే పాతుకుపోయి...
- ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ నేతలతో చెట్టా పట్టాల్
- జిల్లా ఉన్నతాధికారి ఆదేశాలు లెక్కచేయని వైనం
- జిల్లా అంతటా ఆ శాఖలో హాట్ టాపిక్‌గా ఈ వ్యవహారం
- "ఇక్కడే మకాం" కథనంపై నేతల నుండి బెదిరింపులు రాయబారాలు



### సాంకేతిక పరిజ్ఞానాన్ని
## పెంపొందించుకోవాలి
**జేఎన్టీయూ వీసి ఆచార్య జివిఆర్ శ్రీనివాసరావు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జెఎన్టియు వీసి జీవీఆర్ శ్రీనివాసరావు సూచించారు. జేఎన్టీయూ అనంతపురం విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ఈఈఈ విభాగంలో అటల్ టింకరింగ్ ల్యాబ్ అనే అంశంపై మూడు రోజుల పాటు వర్క్ షాపు బుధవారం ప్రారంభించారు. ఈ అటల్ ట్రీకరింగ్ ల్యాబ్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా జెఎన్టియూఏ. వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.వి.ఆర్. శ్రీనివాస్ రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉపకులపతి మాట్లాడుతూ యువత సమాజంలో ఉన్న సమస్యలను టెక్నలాజికల్ పరిష్కారం ఇవ్వగలిగే

మిగతా 02



### విలువలతో కూడిన కవిత్వం...
### శ్రీ మొల్లమాంబ ప్రత్యేకం
**జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**

- జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో తొలి తెలుగు కవయిత్రి శ్రీ మొల్లమాంబ జయంతి వేడుకలు నిర్వహణ
- శ్రీ మొల్లమాంబ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ

02

### తాడిపత్రిలోనే
# ఉంటా
**తాడిపత్రి ప్రజల ఆదరణ నా ధ్యేయం**
**తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి**

**తాడిపత్రి, మేజర్ న్యూస్**
తాడిపత్రిలోనే తన మకాం అని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్పష్టం చేశారు. తాడిపత్రి నియోజకవర్గం పరిధిలోని పెద్దపప్పూరు మండలం చీమల వాగు పల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా



గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలలో తాను ఉంటానని తన జీవితం ప్రజలకే అంకితం అని ఆయన స్పష్టం చేశారు. తాను గెలిచిన ఓడిన ప్రజలకు తన చిరునామా తెలుసు అని తాను తాడపత్రి లోనే ఉంటూ తాడపత్రి అభ్యున్నతే తన ప్రధాన లక్ష్యమని తెలియజేశారు.తాడిపత్రి పరిధిలో ఉండేందుకు

మిగతా 3లో



### ఎన్నికల ప్రవర్తన
## నియమావళిని
# పాటించాలి
**జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రవర్తన నియమావ ళిని తప్పనిసరిగా పాటించాలని జాయింట్ కలెక్టర్ కేతన్గర్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సాధారణ ఎన్నికలు 2024 పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్గర్ గార్గ్ పాల్గొన్నారు.

మిగతా 02

### మహిళలు తలచుకుంటే
# సాధించనిది ఏదీ లేదు
**మహిళలకు 21కుట్టుమిషన్లు పంపిణీ**
**జేసీ ప్రభాకర్ రెడ్డి**

**యాడికి, మేజర్ న్యూస్ :** మహిళలు తలుచుకుంటే సాధించింది ఏమీ లేదంటూ తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆవరణ వద్ద బహిరంగ సభ మండల కన్వీనర్ రుద్రమ నాయుడు అధ్యక్షతన జరిగింది. నంబర్ వన్ కాంట్రాక్టర్



చవ్వా గోపాల్ రెడ్డి తండ్రి ఆదినారాయణ రెడ్డి జ్ఞాపకార్థం ఒక మంచి పని చేయాలని అది మహిళలకే ఉండాలని ఉద్దేశంతో ఉచితంగా కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అనంతరం జేసి ప్రభాకర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి చవా ఆదినారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తొలుత తాడపత్రి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో మేము అంటే ఎంతో విశ్వాసం ఉందని అంతేకాక మహిళలు చవా గోపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాల్లో పనులు నేర్చుకొని ఎంతో అభివృద్ధి లోకి రావాలని ఆయన అన్నారు. అనంతరం జేసి మాట్లాడుతూ మహిళలు శిక్షణ కేంద్రాల్లో శిక్షణ నేర్చుకున్న అనంతరం మండల కేంద్రంలోని ఒక సంస్థ ఏర్పాటు చేస్తానని వాటి వల్ల మీ ఇంటిలోని

మిగతా 3లో

### రంజాన్ వేళలు
ఇఫ్తార్ ( సాయంత్రం)
6.31 ( గురువారం )

సహారీ ( ఉదయం)
5.11 ( శుక్రవారం )

# ఏఎఫ్ ఎకాలజీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ ఎర్రి తాత దేవస్థానం ఆవరణంలో ఏఎఫ్ఏకలజీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం బుధవారం నిర్వహించారు. ముందుగా మహిళా సంఘాల సభ్యులచే త దేవస్థానం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎర్రితాత దేవస్థానం కు చేరుకొని అక్కడ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కి ముఖ్య అతిథులుగా ఏఎఫ్ ఎకాలజీ సిబ్బంది బ్రమేష్, శంకర్ నాయక్, శివ శంకర్ రెడ్డి ప్రియాంక, నీలిమ, మౌనిక, పాల్గొని అనంతరం మాట్లాడుతూ బాల్యవివాహాలు అరికట్టాలని, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి పథకంలో ముందుకు వెళ్లాలని, బాలికలను ఎక్కువగా చదివించినట్లయితే అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని తెలియజేశారు. అలాగే గ్రామాలలో మానవత్వం విలువలు అందరూ పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి 300మంది మహిళలు హాజరవ్వడం జరిగింది. ఏ ఎఫ్ ఎమ్ టి ఎల్ ఓబుళపతి మరియు మండల సిబ్బంది పాల్గొన్నారు.

## మెట్టు సమక్షంలో టిడిపికి చెందిన బీసీ, ఎస్సీ కాలనీలకు చెందిన కుటుంబాల చేరిక



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం మండలం, జుంజరంపల్లి గ్రామానికి చెందిన 30మంది టిడిపికి చెందిన బీసీ ఎస్సీ కాలనీలకు చెందిన కుటుంబాలు బుధవారం వైసీపీ లోకి చేరారు. నరేష్, సురేష్, బి అనిల్, రాజేష్ గోవిందప్ప, మహమ్మద్, తిప్పేష్, కే గోవిందు, ఆర్ రామంజి, మల్లి, హెచ్ వన్నూరు స్వామి, పి మల్లప్ప, రాజేష్, ఏలీయా మహేంద్ర, రవి, అంజి, రాజు నగేష్, గొల్లతిప్ప స్వామిలకు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

### ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే...

## విడపనకల్లులో పోలీసుల కవాతు

- జాయింట్ కలెక్టర్ కేతన్ గౌడ్, డీఎస్పీ శివ భాస్కర్ రెడ్డి

ఎన్నికలు సజావుగా జరగడానికి ప్రత్యేక చర్యలు



విడపనకల్లు, మేజర్ న్యూస్ : ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే పోలీసు కవాతులు నిర్వహించడం జరుగుతోందని అనంతపురం రేంజ్ డి.ఐ.జి.ఆర్.ఎన్. అమ్మిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం రోజు సాయంత్రం విడపనకల్లు మండల కేంద్రంలోని కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు జరిగింది. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించామన్నారు. జాయింట్ కలెక్టర్ కేతన్ గార్డ్ మండల ఎమ్మార్వో, ఎంపీడీవో, డీఎస్పీ శివ భాస్కర్ రెడ్డి, సీఐ ప్రవీణ్ కుమార్2 సీఐ సురేష్ బాబు అసిస్టెంట్ కమాండెంట్, బిఎస్ఎఫ్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం పోలీసులతో ఆత్మీయ సమన్వయ సమావేశం నిర్వహించారు. భౌగోళిక పరిస్థితులను వివరిస్తూ ఎన్నికల విధుల గురించి తెలియజేశారు. ఎన్నికల్లో ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కేంద్ర సాయుధ దళాలు ఎన్నికలలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. శాంతి భద్రతల సమస్యలు ఏర్పడినప్పుడు వెంటనే సంబంధిత పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద అనుమానస్పద రీతిలో ఎవరైనా తిరుగుతుంటే వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అటువంటివారిని పోలీసులు అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. సమర్థవంతంగా నిర్వర్తించి ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా జిల్లా పోలీసు యంత్రాంగం తగిన చర్యలు చేపడుతోందన్నారు. కనుక ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కేంద్ర సాయుధ దళాలు, పోలీసులు సమన్వయంతో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# పయ్యావుల కేశవ్ ప్రోద్బలంతోనే మాజీ కమ్యూస్టులు మాట్లాడారు

భూస్వాములకు, ఫ్యాక్షన్ నాయకులకు వంత పాడుతున్నారు

కమ్యూనిస్టు పార్టీలో పని చేసామని చెప్పుకోవడం సిగ్గుచేటు

విలేఖర్ల సమావేశంలో మాజీ కమ్యూనిస్టులపై వైస్సార్సీపీ నేతల మండిపాటు



వైకాపా నాయకులతో కలిసి మాట్లాడుతున్న ఎం. అశోక్ కుమార్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : మాజీ కమ్యూనిస్టులు కొందరు త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సాఆర్సీపీ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డిను ఓడిస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ కమ్యూనిస్టు నేత అశోక్ కుమార్, ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి విడపనకల్లు సుంకన్న అన్నారు. భూస్వాములకు, ఫ్యాక్షన్ నాయకులకు వంత పాడడానికి సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. టీడీపీ ఎమ్మెల్యే కేశవ్ ప్రోద్బలంతోనే వారు ప్రెస్ మీట్ పెట్టారని ఆరోపించారు. బుధవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశం వారు మాట్లాడుతూ నిన్నటి రోజు వాల్మీకి కళ్యాణమండపంలో టీడీపీ నాయకులు ఇచ్చిన డబ్బుతోనే మాజీ సీపీఎం నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారన్నారు. పయ్యావుల కేశవ్ సూచన మేరుకు తాము విశ్వేశ్వరరరెడ్డిని ఓడిస్తామని చెప్పుకున్నారని ఆరోపించారు. పైగా అందులో కొందరు ఇటీవలే తెలుగుదేశం కండువా కప్పుకున్నారని మరి వాళ్లేలా కమ్యూనిస్టులుగా చెప్పుకుంటారని ప్రశ్నించారు. భూస్వాములకు, ఫ్యాక్షన్ నాయకులకు వంత పాడుతూ నీతి మాలిన పనులు చేస్తున్నారని విమర్శించారు. ప్రజల పక్షాన నిలబడి కమ్యూనిస్టు నాయకుడిగా విశ్వేశ్వరరెడ్డి చేసిన పోరాటాలు రాష్ట్ర వ్యాప్తంగా ఎవ్వర్ని అడిగినా చెబుతారన్నారు. మీలా డబ్బుకోసం కమ్యూనిస్టుల ముసుగులో విలువలను తుంగలో తొక్కి నీతిమాలిన రాజకీయాలు చేయలేదన్నారు. పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సుంకన్న మాట్లాడుతూ విశ్వేశ్వరరెడ్డి పేద ప్రజల కోసం జిల్లాలో చేసిన పోరాటాలు ఎంతోమందికి ఆదర్శమన్నారు. అలాంటిది ఆయన్నే ఓడిస్తామని మాజీ కమ్యూనిస్టు నాయకుల పేరుతో కొందరు స్వార్థ పరులు ఏమోహం పెట్టుకోని చెబుతారని అడిగాడు. కేశవ్ మాయలో పడి తప్పుడు ప్రెస్మీట్లు పెట్టి విలువలు తగ్గించుకోకుండా ఉండాలన్నారు. కేవలం వారి స్వార్థ ప్రయోజనాల కోసమే ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వసంతమ్మ, మల్లికేసి, ఉలిగన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు తలుచుకుంటే సాధించినది ఏదీ లేదు

మొదటి పేజీ తరువాయి

భర్త సంపాదనే కాదు భార్య కూడా వేడి నీళ్లకు చన్నీళ్లు తోడుగా ఉండాలని అందుకు మా వంతు సహాయంగా ఒక సంస్థను ఏర్పాటు చేసి ఒక టీ షర్టు నైటీలు జీన్స్ ప్యాంట్లు కుట్టేలా శిక్షణ పొందాలన్నారు. మహిళలకు 21 కుట్టుమిషన్లను పంపిణీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, చవ్వా గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రంగయ్య, గండికోట లక్ష్మణ్, కిట్టు, మధురాజు, బొట్టు శేఖరు, నీలకంఠ, నారాయణస్వామి, విజయం స్కూల్ కరస్పాండెడ్ విశ్వనాథ్, వాగ్దేవి ప్రిన్సిపల్ రాచమల్ల శివారెడ్డి, దివాకర్ రెడ్డి, కాలేజ్ కరస్పాండెడ్ హరినాథ్ రెడ్డి, గన్నే రమేష్, ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇంచార్జ్ అలవకుండా చందు, దడియాల ఆదినారాయణ, పెయింటర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు అన్ని విధాలా సంసిద్ధం

మొదటి పేజీ తరువాయి

అనంతపురం కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా ఎస్పీ కేకేవన్ అన్బురాజన్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలా సంసిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఫామ్ 6, 7, 8 ఫిర్యాదులకు సంబంధించి ఎప్పటికప్పుడు విచారణ చేసి పరిష్కరిస్తున్నామని, ఇప్పటివరకు వచ్చిన అన్ని ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. జిల్లాకు 2,38,849 ఎపిక్ కార్డులు రావడం జరిగిందని, ఎపిక్ కార్డులను ఓటర్లకు పంపిణీ చేస్తున్నామని, త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు అందించిన ఫిర్యాదులను, అడ్వర్స్ న్యూస్ కి సంబంధించిన, ఇతర ఫిర్యాదులను బాగా పరిష్కరించడం పట్ల జిల్లా కలెక్టర్ ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రవికుమార్, ఎలక్షన్ సెల్ సీనియర్ అసిస్టెంట్ శ్యాముల్, తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రి లోనే ఉంటా

మొదటి పేజీ తరువాయి

తాను ఇంటిని నిర్మించుకొని కార్యకర్తలతో నిత్యం మమేకమవుతానని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో తాడిపత్రిలో ప్రశాంత వాతావరణం నెలకొం దని ఎలాంటి కక్షలు కార్పన్యాలు లేకుండా ప్రజలకు ప్రశాంత వాతావరణంలో కల్పించిన ఘనత తమ ప్రభుత్వాన్ని తెలియజేశారు. తాడిపత్రి ప్రశాంతత తన ప్రత్యేకత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూపర్ ఈ పోలీస్ బాస్...!!

మొదటి పేజీ తరువాయి

### ఎవరా అధికారి కాసిన్ని వివరాలను పరిశీలిస్తే..




జిల్లాలోని తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో హెడ్ కానిస్టేబుల్బదిలీ తంతు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆ కానిస్టేబుల్ను మార్చేయండని స్వయానా జిల్లా ఉన్నతాధికారి ఉత్తర్వులను జారీ చేశారు. అయితే తగదునమ్మా అని కొందరు ఖద్దరు నేతల చాటున జిల్లా అయ్యగారి ఉత్తర్వులను బుట్ట దాఖలు చేశారు. అది కూడా లెక్క, జమాలేని కనీస విలువ లేకుండా మిన్న కుండి ఆ స్టేషన్లో పెద్ద పీట వేయడంపై జిల్లా అంతటా పెద్ద చర్చనీయాంశంగా మారింది. వెనక ఉండి మొత్తం వ్యవహారాన్ని నడిపిస్తున్న వారెవరో అర్థం కాని పరిస్థితి ప్రస్తుతం జిల్లా పోలీసు శాఖలో నెలకొంది. స్వయానా జిల్లా ఉన్నతాధికారి ఉత్తర్వులు ఇచ్చినా వారి మార్పు జరగలేదు అంటే వారి వెనక ఉండి మొత్తం వ్యవహారాన్ని చక్కబెడుతున్న ఆ షాడో అధికారి ఎవరో అంతు పట్టని పరిస్థితుల్లో ఆ శాఖ కొట్టుమిట్టాడుతోంది.

### నేతల అండ ఉంటే ఏళ్ల తరబడి అక్కడేనా?

ఇదేదో బాగుంది...మాకు భజన చేయండి మీకు ఇష్టం ఉన్నంతకాలం ఇక్కడే ఉండండి అన్నట్లుగా ఏ పార్టీ అధికారం ఉంటే ఆ అధికార పార్టీకి చెందిన ఓ ప్రజా ప్రతినిధి పూర్తి అండదండలు ఉండడంతోనే కొందరి వ్యవహారం మొత్తం సాఫీగా సాగిపోతోందన్న పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. అందులో మన కథనంలోని ఈ సూపర్ పోలీస్ బాస్ ఒకరు. ఇతర శాఖలలో ఇలాంటి వ్యవహారం కొనసాగినా అది వేరే విధంగా ఉండేదేమో గాని పోలీసు శాఖలో ఇలాంటి వ్యవహారం కొనసాగుతుండడం పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాకే బాసైనాఆ ఉన్నత అధికారి ఉత్తర్వులు కాదని ముందుండి నడిపిస్తున్న ఆ షాడో అధికారి ఎవరంటూ పోలీసు శాఖలో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. జిల్లాలో హాట్ టాపిక్ గా మారిన ఈ తంతులో జిల్లా ఉన్నతాధికారి కూడా కల్పించుకుని ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. వారి వెనక డబ్బు వ్యవహారం దాగి ఉందా? లేక మరో కోణం ఏదైనా ఉందా?అని పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఉత్తర్వులు అందించిన వాటిని బహిర్గతం కాకుండా ఇప్పటివరకు తొక్కిపెట్టిన ఆ అధికారి ఎవరంటూ పెద్ద ఎత్తున ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వారికి రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయా లేక పోలీసు శాఖలోనే ఉన్నతాధికారుల అండదండలు ఉన్నాయా? అన్న చర్చ సాగుతోంది. ఈ అంశంపై బలం చేకూరేలా నాలుగు రోజుల క్రితం నేటి దినపత్రిక సూర్య మేజర్ గానే, మేజర్ న్యూస్ కథనం ప్రచురించినా ఇప్పటివరకు కనీస చర్యలు తీసుకోకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారుల కనుసన్నలలోనే ఈ వ్యవహారం కొనసాగుతోందని బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారిపై ఇప్పటికైనా ఉన్నత అధికారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటారా? లేక ఆ జిల్లా ఉన్నతాధికారి పరువు తీస్తారా? అన్నది వేచి చూడాలి.

## మహిళల అభివృద్ధి కోసమే జగన్ ప్రభుత్వం : కేతిరెడ్డి పెద్దారెడ్డి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని స్థానిక సంత మార్కెట్ యార్డులో కమిటీ హాల్లో ఎంపీడీవో సావిత్రమ్మ అధ్యక్షతన వైయస్సార్ చేయూత చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా కుటుంబాలు అభివృద్ధి పథకంలోకి తీసుకురావడం కోసమే జగన్మోహన్ రెడ్డి సంచలమైన నిర్ణయాలు తీసుకుంటున్నాడని పథకాల ప్రవేశపెడుతున్నాడని ఆయన అన్నారు. 4, 5 సంవత్సరాలలో మహిళలకు ప్రభుత్వం పథకాలు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. అనంతరం పెద్దారెడ్డి చేతుల మీదుగా 18500 చొప్పున చేయూత చెక్కులను మహిళలకు అందజేశారు. లబ్ధి పొందిన మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాంరెడ్డి, ఎంపీపీ ఉమాదేవి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, బాలా రమేష్ బాబు, బ్రహ్మానందరెడ్డి, అవుకు నాగరాజు, శ్రీధర్, సోషల్ మీడియా కో కన్వీనర్ పటాన్ ఫరూక్, పందు శ్రీరాములు, సర్పంచ్ అనురాధ, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి గవి మఠం బ్రహ్మోత్సవాలకు... అంకురార్పణ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణములో ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ గరిమఠ స్థిత చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు నేటి నుంచి అంకురార్పణ జరగనుంది. ఎనిమిది రోజులపాటు నిర్వహించే వేడుకలకు గవి మఠం సహా



కమిషనర్ మరియు మేనేజర్ చిట్టెమ్మ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటివరకు ఉత్సవాలకు సంబంధించి పూర్తి వివరాలను ఖరారు చేస్తూ గోడ పత్రికలు, కరపత్రాలను ముద్రించి విడుదల చేశారు. బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలుకుతూ గవి మఠం ఎనిమిదవ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ జగద్గురు చెన్నబసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు స్థానిక అధికార, ప్రతిపక్ష నాయకులకు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు, భక్తాదులు, ప్రముఖులకు గవి మఠ సిబ్బంది సాధర స్వాగతం పలికారు. వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్ళు ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్తు దీపాల అలంకరణకు అవసరమైన ప్రత్యేక వైరింగ్ పనులు చక్కబెడుతున్నారు. బ్రహ్మోత్సవాలకు హాజర య్యే సమస్త భక్తులు ఆకర్షి తులయ్యేలా రంగురంగుల పార్వతీ పరమేశ్వరుల, లింగ రూపంలో ఉన్న పర మశివుని స్వరూపం తదితర అందమైన చిత్రాలను గోడలపై కళాకారుల చేత చిత్రీకరిస్తున్నారు. సదుపాయాల కల్పనపై గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసులు రెడ్డి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. భక్తుల కనీస అవసరాలైన తాగునీరు, ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటుపై దిశా నిర్దేశం చేశారు. అగ్నిమాపక అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రథోత్సవం రోజున విద్యుత్ అధికారులు నిర్దేశిత సమయానికి విద్యుత్ సరఫరా నిలిపివేయాలని సూచించారు. అనంతరం గవి మఠం ప్రాంగణం వద్ద ఉన్న బ్రహ్మరథం నుండి ఎదురు బసవన్న గుడి వరకు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన ఏర్పాట్లను ఆర్అండ్‌బి జె ఈ కావ్య, ఉరవకొండ అర్బన్ సీఐ సురేశ్‌బాబు, రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ పరిశీలించనున్నారు. నేడు పంచమి రాత్రి ( గురువారం) 9 గంటలకు కంకణా ధారణముతో శ్రీ గవి మఠ స్థిత చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు పీఠాధిపతుల ఆదేశానుసారం శ్రీకారం చుట్టనున్నారు. ఉత్సవాల్లో ముఖ్య ఘట్టమైన అడ్డ పల్లకి మహోత్సవం ఈ నెల 17న ఆదివారం, మహారథోత్సవం మార్చి 19న మంగళవారం, లంకా దహనం మార్చి 20న బుధవారం రోజున జరగనున్నాయి.

## ఘనంగా కవయిత్రి ఆతుకూరి మొల్ల జిల్లా స్థాయి జయంతోత్సవం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం తెలుగు కవియిత్రి ఆతుకూరి మొల్ల జిల్లా స్థాయి జయంతోత్సవము ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆతుకూరి మొల్ల జయంతోత్సవము సందర్భంగా కవియిత్రి మొల్లమాంబ చిత్రపటానికి డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ పిడి బియన్.శ్రీదేవి, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 16వ శతాబ్దపు తెలుగు కవియిత్రిగా ఆతుకూరి మొల్ల ఎంతో ప్రసిద్ధిగాంచిందన్నారు. తెలుగులో మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిన రామాయణాన్ని రాసారని, మొల్ల స్వస్థలం కడప జిల్లా, గోపవరం మండలం, గోపవరం గ్రామం అని, ఆమె కుమ్మరి కుటుంబంలో జన్మించిందన్నారు. మొల్ల శ్రీకృష్ణదేవరాయల సమయంలోనిదని ప్రశస్తి అని, మొల్ల శైలి చాలా సరళమైంది, రమణీయమైనదన్నారు. కార్యక్రమంలో మొల్లమాంబ జీవిత చరిత్ర గురించి తెలిపారు. ఆమె కవిత్వం గురించి కొనియాడారు.



ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు రాష్ట్ర అధికార ప్రతినిధి, కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, కుమ్మర శాలివాహన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. ఓబుళపతి, కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు రామాంజనేయులు, శ్రీనివాసులు, జలాలపురం పోతులయ్య, సతీష్ కుమార్, లక్ష్మి నారాయణ, ఓబులేసు, సిండికేట్ నగర్ రామాంజనేయులు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారులు రవీంద్రనాథ్ ఠాగూర్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి పొరపాట్లకు తావు లేవుకుండా పది పరీక్షలు

- విద్యార్థి హాల్‌టికెట్ చూసే ఇన్విజిలేటర్లు ప్రశ్నపత్రం ఇవ్వాలి
- పరీక్ష కేంద్రాల్లో మంచినీరు, వెలుతురు, ఫ్యాన్లు ఉండేలా చర్యలు
- విద్యార్థులు నిర్ణీత సమయానికే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి
- ప్రశ్నపత్రం లీక్ చేస్తేలో క్షణంలో దొరికిపోతారు
- జిల్లా విద్యాశాఖాధికారిణి బి.వరలక్ష్మి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 18 నుండి 30 వ తేదీ వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారిణి బి.వరలక్ష్మి పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లపై బుధవారం ఆమె తన చాంబర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2024-25 విద్యా సంవత్సరానికి జిల్లా వ్యాప్తంగా 142 పరీక్ష కేంద్రాలల్లో 44,063 మంది విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 వరకు ప్రతి రోజు పరీక్షలు జరుగుతాయన్నారు. ఇన్విజిలేటర్లు పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు పరీక్ష హాల్ టికెట్ చూసే ఆ విద్యార్థి తెలుగు మీడియమా, ఇంగ్లీషు మీడియామా , ఏ సబ్జెక్టు పరీక్ష రాస్తున్నాడని తెలుసుకుని ప్రశ్నపత్రం ఇవ్వాలని, ప్రశ్నపత్రం తప్పుగా ఇస్తే ఇన్విజిలేటర్లుపై తక్షణమే చర్యలు ఉంటాయన్నారు. జిల్లాలోని అన్ని పది పరీక్ష కేంద్రాలల్లోని గదుల్లో టేబుల్స్, వెలుతురు, బాత్‌రూమ్‌లు, మంచినీరు ఉండేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు అబ్జర్వర్‌గా ఆర్జేడి వ్యవహరిస్తున్నారని, మండల స్థాయిలో ఎంఈవోలనే ఎగ్జామినేషన్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. సీవోలు, డివోలను ఇప్పటికే నియమించి వారికి పరీక్షల నిర్వహణపై ప్రత్యేక శిక్షణా ఇచ్చామని తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్స్ నియమాకాలు జరుగుతున్నాయని



తెలిపారు. 7 రూట్లల్లో ఫ్లైయింగ్క్ స్కాడ్స్‌ను నియమిస్తున్నామని, తహశీల్దార్, విద్యాశాఖ, పోలీసు శాఖ ఒక్కొక్కరు చొప్పున పర్యవేక్షిస్తారని తెలిపారు. సివో,డివోలు, ఉదయం 8 గంటలకే కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్షల డ్యూటికి నియమితులైన ఇన్విజిలేటర్లు ఎలాంటి సెలవులు ఉండవని, తప్పనిసరిగా విధులకు హాజరు కావాల్సిందేనన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యుత్ కోత లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కోరామన్నారు. పరీక్ష కేంద్రాలల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, జిల్లాలో ఎక్కడ సమస్యత్మక పరీక్ష కేంద్రాలు లేవన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రతి ప్రశ్నపత్రంపై క్యూ ఆర్ కోడ్ స్కాన్ ఉంటుందని,ఎవరూ ఎక్కడ ప్రశ్నపత్రం లీక్ చేసినా క్షణంలో దొరికిపోతారన్నారు. ఎవరూ కూడా అలాంటి తప్పులకు పాల్పడవద్దని హెచ్చరించారు. 200 మంది బ్లైండ్ విద్యార్థులు ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారని, వారికి ఆన్‌లైన్‌లో ప్రతేక ఇన్‌స్ట్రక్టర్ల ద్వారా జరుగుతాయని తెలిపారు. అందరి సహకారంతో పదవ తరగతి పరీక్షలు జిల్లాలో సజావుగా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నామని, ఫలితాల్లో ఆశించిన స్థాయిలో వస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పరీక్షల విభాగం ఏసీ గోవిందు నాయక్, డిసీఈబీ పురుషోత్తంబాబు, సూపరిటిండెంట్ సరళ పాల్గొన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు 18 నుంచే ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియెట్ పరీక్షలు కూడా ఈనెల 18 నుండి జరుగుతాయని జిల్లా విద్యాశాఖా ధికారిణి బి.వరలక్ష్మి తెలిపారు. మొత్తం 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి రోజు మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 నిముషాలకు వరకు పరీక్షలు జరుగుతా యన్నారు. 3,749 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణపై ఇప్పటికే అధికారులతో సమావేశం నిర్వహించి పకడ్బందీగా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

## రాప్తాడు లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి పరిటాల సునీత

- టిడిపికి ప్రజలలో విశేష స్పందన
- సూపర్ సిక్స్ పథకాలే టిడిపి అజెండా
- రాప్తాడులో టీడీపీకి విశేష ఆదరణ
- బాబు సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల హర్షం
- మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం
- రాప్తాడులో భారీ మెజారిటీ ఖాయమని ధీమా

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా టిడిపికి విశేష ఆదరణ లభిస్తోంది. మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. బాబు సూపర్ సిక్స్ పథకాలను జనంలోకి తీసుకెళ్లేందుకు విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా అనంతపురం రూరల్ మండలం, కక్కలపల్లి కాలనీ పంచాయితీ పరిధిలోని, పిల్లిగుండ్ల కాలనీ మరియు ఉప్పరపల్లి పంచాయతీ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్తూ బాబు సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ముందుకు సాగారు. టిడిపి అధికారంలోకి వస్తే కచ్చితంగా మహిళలకు అనేక పథకాలు అమలు చేస్తారని సునీత వివరించారు. ముఖ్యంగా ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు ఉచితంగా గ్యాస్



సిలిండర్లు, అమ్మకు వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ 15వేల చొప్పున ఆర్థిక సాయం, 18 ఏళ్లు దాటిన మహిళలకు ప్రతినెల 1500 రూపాయల ఆర్థిక సాయం, అలాగే బీసీలకు అయితే 50 ఏళ్లు దాటగానే పింఛన్ వంటి పథకాలు ఉన్నాయని వివరించారు. మరోవైపు ఆయా గ్రామాలు కాలనీలలో ఉన్న సమస్యలు కూడా తన దృష్టికి వచ్చాయని కచ్చితంగా వాటిని కూడా పరిష్కరిస్తామని సునీత అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓటమి ఖాయమని రాప్తాడులో రికార్డు స్థాయిలో మెజారిటీ వస్తుందని ఆమె ఆశాభవం వ్యక్తం చేశారు. ప్రజలు ఎవరి పాలన బాగుందన్నది ఒకసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రానికి, ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గానికి పరిశ్రమలు వస్తాయని.. తద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని ఆమె అన్నారు. ఇలాంటి అంశాలను దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. రాప్తాడు నియోజకవర్గంలో ప్రజలంతా టిడిపి వైపు ఉన్నారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో మొల్లమాంబ జయంతి వేడుకలు

పుట్టపర్తి మేజర్ న్యూస్: విలువలతో కూడిన కవిత్వం శ్రీ మొల్లమాంబ ప్రత్యేకం అని డిఆర్ఓ కొండయ్య పేర్కొన్నారు. బుధవారం సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి శ్రీ మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొల్లమాంబ చిత్ర పటానికి డిఆర్ఓ కొండయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ కొండయ్య మాట్లాడుతూ.. కవిత్వమయినా బోధనలయినా గ్రామీణ స్థాయి ప్రజల మనస్సుల్లో సుస్థిరమైనప్పుడే చరిత్రలో నిలిచిపోతాయని, ఈకోవకు చెందినదే శ్రీ మొల్లమాంబ అన్నా. రామాయణం ను వివిధ భాషలలో ఎందరో రచించారన్నారని,వాల్మీకీ లాంటి మహనీయులు రచించిన రామాయణం గ్రంథాలను ఆధారం చేసుకుని మొల్లమాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే తెలుగు బాషలో మొల్ల రామాయణం రాయడం గర్వించదగ్గ విషయమన్నారు.మొల్ల రామయణంలో కందపద్యాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కేవలం మగవారే కాదు స్త్రీలు కూడా రామాయణం రచించారని అందుకు ఉదాహరణ శ్రీ మొల్లమాంబ పేర్కొన్నారు. ఇటీవల ఆమె పేరుతో సినిమా కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. 2017 లో భారత ప్రభుత్వం మొల్ల జ్ఞాపకార్థం కేంద్ర ప్రభుత్వం తపాల బిళ్ళ విడుదల చేశారు. ఈమె కుమ్మరి కుటుంబంలో జన్మించింది. స్వస్థలం కడప జిల్లా గోపవరం మండలం గోపవరం గ్రామం తెలిపారు. ఈ కార్యక్రమంలో కే వెంకటనారాయణ, నాగరాజు, రామలింగేశ్వర, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, ఇతర కుల సంఘాల నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## నేడు మూడో విడత ఈబీసీ నేస్తం సొమ్ము జమ

### – బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మూడో విడత ఈబిసి నేస్తం కింద 45 నుండి 60 సంవత్సరాలు వయసుగల ఈ బీసీ మహిళలకు ఆర్థిక సహాయం జమ కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10:30 నిమిషాలకు నిర్వహిస్తున్నట్లు బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బిసి నేస్తం కింద అర్హులైన మహిళలకు రూ. 15,000 చొప్పున జిల్లాలోని 20,145 మంది ఈ బీసీ మహిళల లబ్ధిదారులకు జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఆర్బికే నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**తలుపుల, మేజర్ న్యూస్ :** తలుపుల మండల కేంద్రంలోని తలు పుల-3 గ్రామ సచివాలయ భవనా న్ని, రైతు భరోసా కేం ద్రం నూతన భవనాన్ని కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్ధారెడ్డి ప్రారంభించారు. నూతనం గా నిర్మించిన భవనాల తో ప్రజలకు మరింతగా సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ శ్రీలత, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆసరా, చేయుతతో మహిళలకు భరోసా

అగళి మేజర్ న్యూస్ : వైయస్సార్ ఆసరా, చేయుత తో మహిళలకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆర్థిక భరోసా కల్పించారని మడకశిర సమన్వయకర్త ఈరలక్క ప్ప అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణ ముందు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూతలకు సంబంధించిన మెగా చెక్కులను ఆయన మహిళలకు అందజేశారు. అగళి మండల వ్యాప్తంగా వైఎస్ఆర్ ఆసరాకు సంబంధించి 626 మహిళా సంఘాలకు 5995 కుటుంబాలకు రూ. 3 కోట్ల 74 లక్షల రూపాయలను, అదేవిధంగా వైఎస్ఆర్ చేయూత కింద 112482 సభ్యులకు 210.90 కోట్లు విలువ చేసే మెగా చెక్కులను ఈరలక్క ప్ప పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో సమన్వయకర్త ఈర లక్కప్ప, రవి శేఖర్ రెడ్డి ,హెచ్‌బి నరసే గౌడ, నళిని, హలుకూరు కాంతరాజు, మహేంద్ర, స్టూడియో శ్రీనివాస్ సర్పంచులు ఎంపిటిసిలు హాజరయ్యారు.



## ఓటే వజ్రాయుధం...మీ ఓటుతో అభివృద్ధికి పునాది వేయండి

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండలం కేంద్రం లోని చెరువు కట్ట కింద శ్రీ షిరిడి సాయిబాబా ఫంక్షన్ హాల్ లో బుక్కరాయ సముద్రం మండల కమిటీ వారి ఏర్పాటు చేసిన ఎన్నికల సమావేశం సభకు ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ,జనసేన,బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీలను, యువతను,రైతులను ఇబ్బంది పెడుతున్న వైసీపీ ఫ్యాన్ రెక్కలను విరిచి మడతపెట్టాలన్నారు.నేను మీ ఇంటి ఆడబిడ్డగా వస్తున్నా, శింగనమలలో అభివృద్ధి జరగాలన్నా,మనం స్వేచ్ఛగా బతకాలన్నా టిడిపి రావాలన్నారు.మీరందరూ ఇదే ఉత్సాహాన్ని ఆఖరి వరకు చూపించాలి మన ఓటు మన ఆయుధం.మన చేతిలో ఉన్న ఓటు అనే వజ్రాయుదాన్ని సరిగ్గా వినియోగించి ఈ వైసీపీ రాక్షస పరిపాలనను అరికట్టాలన్నారు. ఎన్నికలకు ఇంకా 30 రోజులే ఉన్నాయి.ఈ 30 రోజులలో మనమందరం కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించాలన్నారు.ఆంధ్ర బూత్ లెవెల్ లో ఓట్లను పరిశీలించాలి.పైగా మీ ప్రాంతాల్లో ఉన్న ఓట్లను కూడా సరి చూసుకోవాలన్నారు. శింగనమల నియోజకవర్గంలో తవ్వేకొద్దీ దొంగ ఓట్లు కనిపిస్తూనే ఉన్నాయి.అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఏమి



చేయాలని దుస్థితి ఏర్పడిదన్నారు.కాబట్టి మనమే ఈ సమస్యను పరిష్కరించుకుందాం.దొంగ ఓట్లను నిర్మూలిద్దాం. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు ,ముంటిమడుగు కేశవరెడ్డి ,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి ,మండల కన్వీనర్ అశోక్ ,రవీంద్ర అనంతపురం జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పసుపుల హనుమంత్ రెడ్డి , అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు ఈశ్వర్ , జనసేన నియోజకవర్గ ఇంచార్జి సాకే మురళీకృష్ణ ,జనసేన మండల కన్వీనర్ ఎర్రి స్వామి టీడీపీ , జనసేన నాయకులు ,కార్యకర్తలు , మహిళలు , యువత పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన జిల్లా విద్యార్థిని రూపొందించిన ప్రాజెక్టు

### – అభినందించిన డీఈఓ బి. వరలక్ష్మి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 11 నుండి 13 వరకు చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగిన రాష్ట్రస్థాయి ఇన్స్ స్పైర్ మనక్ ప్రదర్శనలో అనం తపురం జిల్లా నుండి కసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని కావలి జ్యోతి, తన గైడ్ టీచర్ నారా యణ సహాయంతో రూపొందించిన సోలార్ మల్టీ పర్పస్ పోర్టబుల్ టెంట్ ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు బి వరలక్ష్మి తెలిపారు. విద్యార్థిని తయారుచేసిన ప్రాజెక్టు యాత్ర స్థలం లలో తాత్కాలిక వస కోసం, బహిరంగ ప్రదేశాలలో ప్రజలు తమ తినుబండారాలను, చంటి బిడ్డలను కాపాడుకునేందుకు, సంరక్షణకు ఈ సోలార్ మల్టీపర్పస్టెంట్ ఎంతగానో ఉపయోగపడు తుందని గైడ్ టీచర్ నారాయణ తెలిపారు. జాతీయ స్థాయికి జిల్లా నుంచి ప్రాజెక్టు ఎంపిక కావడంతో కసాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులను, విద్యార్థి, గైడ్ టీచర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి బి వరలక్ష్మి, జిల్లా సైన్స్ అధికారి యు. బాల మురళీకృష్ణ అభినందించారు.



## మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల ఆర్థిక సాయం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సానేవారిపల్లికి చెందిన గంగులప్ప భార్య వెంక టలక్ష్మి వైద్య ఖర్చుల నిమిత్తం బుధవారం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట సూర్య నారాయణ రూ.15 వేలు ఆర్థిక సా యం అందజేశారు . సానేవారిపల్లి కి చెందిన గంగులప్ప, వెంకటలక్ష్మి దంప తులు వ్యవసాయ ఆధారంగా జీవనం సాగిస్తున్నారని గతంలో ప్రమాదవ శా త్తు క్రింద పడగా కాలు కు తీవ్ర గాయం అయింది.నాటినుండి నేటి వరకు చికిత్స నిమిత్తం గంగులప్ప వేలాది రూపాయలు అప్పులు చేసి వ్యయం చేసిన విషయాన్ని బుధ వారం గోను గుంట సూర్యనా రాయణ స్వగృహంలో సానే వారి పల్లి చెందిన ఆయన అభిమానులు గోల్కొండ సూర్యనా రాయణ దృష్టికి తేవడం జరిగింది. వెంకటలక్ష్మి వైద్య చికిత్స నిమిత్తం 15000 రూపాయ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నారా యణస్వామి, దేవేంద్ర నాథ్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, జయ కృష్ణ సానేవారిపల్లికి చెందిన గోనుగుంట్ల అభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఓటు వేయండి : వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ చేస్తున్న అభివృద్ధినీ చూసి మరో మారు జగనన్నను ముఖ్య మంత్రి చేసుకోవాలని కదిరి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పి కొత్తపల్లి , బాలేపల్లి పంచా యతీలో ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం చేపట్టారు. కన్వీనర్ బట్టి హైదర్ వలి, జట్పిటీసి అనితా విశ్వనాథ్ రెడ్డి, ఎంపీటీసీ బోంతా మాధవీ లత, సర్పంచ్ సోనాలమ్మ లు ఆధ్వ ర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. బాలేపల్లి ఎగువ తాండ, దిగువ తాండ, పూలకుంట పల్లి, పోలేవాండ్లపల్లి, రాజ రాజమోళ్ల పల్లి తాండ, రాజమోళ్లపల్లి యందు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా ఎమ్మెల్యే అభ్యర్థి కలియ తిరు గుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేపించి గెలిపించాలని అభ్యర్థించారు. ఇంటింటా ఆయనకు అపూర్వ స్పందన లభించింది. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారని, గత ఎన్నికల హామీల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటికే 99 శాతం అమలు పరిచార న్నారు.



బేదాభి ప్రాయం లేకుండా అన్ని రకాల వారికి సమ న్యాయం చేసిన ఘన త మన ముఖ్య మంత్రి అని తెలిపారు. అమ్మ ఒడి, అసరా, చేయూత, నేతన్న నేస్తం, రైతు భరో సా, విద్యాదీవెన లాంటి పథకాలు ద్వారా సామాన్య ప్రజలకు సైతం ఆదుకున్న ఘన త మన ప్రభుత్వం దన్నారు. అన్నీ సంక్షేమ పథకాలు అందాలి అంటే మళ్ళీ జగనన్న ను ముఖ్య మంత్రి చేసుకోవాలని అన్నారు. కార్యక్ర మంలో రాష్ట్ర సి.ఈ.సి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, లింగాల లోకేస్వరరెడ్డి, రాష్ట్ర పాల ఎకిల డైరెక్టర్ దశరథ నాయుడు, బీసీ కార్యదర్శి లక్ష్మి పతి యాదవ్, మేకల చెరువు సర్పంచ్ సరితా రెడ్డి, సర్పంచులు అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి, జిల్లా కార్యదర్శిలు శ్రీధర్ రెడ్డి, నజీర్, సర్పంచులు సరిత రెడ్డి, జేసియస్ కన్వీనర్ సమివుల్లా, విష్ణు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగ భూషణ, సింగల్ విండో ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, శ్రీ కంటరెడ్డి, యనమల ఆనంద్ రెడ్డి, కల్లి పల్లి శ్రీనివా సులు, సోమి రెడ్డి, పవన్, మైనార్టీ నాయకులు భావా ఖాన్, నవాజ్, శరణ్య రెడ్డి, పూజిత రెడ్డి, శన్నూ రెడ్డి, హైటెక్ రమణ, రమేష్, బాలకృష్ణ, రమేష్, వెంకట శివా నాయక్, కృష్ణ నాయక్, మహేంద్ర , రామాంజి , కార్యకర్తలు, అభిమా నులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాలి

**- ఆర్డీవో వెంకటశివరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాబోవు ఎన్నికల్లో నియోజకవర్గానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది తమ విధులను బాధ్యతతో కూడిన విధంగా సమర్థవంతంగా నిర్వహించినప్పుడే ఎన్నికల ప్రక్రియ విజయవంతం అవుతుందని ఆర్డిఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలోని సెక్షన్ ఆఫీసర్స్, సెక్షన్ పోలీస్ ఆఫీసర్స్, సెక్షన్ సూపర్వైజర్లు, 7 టీమ్స్ ల అధికారులు కు, సిబ్బందికి ఎన్నికల విధివిధానాలపై వారు శిక్షణా తరగతులను నిర్వహించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల విధులను నిర్వర్తించేటప్పుడు ఎన్నో జాగ్రత్తలను పాటించాలని, ఏ చిన్న పొరపాటు వచ్చినా కూడా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని వారు తెలిపారు. నియోజకవర్గంలోని ఏ పోలింగ్ బూత్ వద్ద కూడా పొరపాట్లకు తావు ఇవ్వరాదని సూచించామని తెలిపారు. ఎన్నికల విధులకు సంబంధించినటువంటి పనులను తూచా తప్పకుండా సక్రమంగా నిర్వర్తించినప్పుడే ఎన్నికలు సజావుగా జరుగుతాయని తెలిపారు. అధికారులు సిబ్బంది తమ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా, ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం తగిన జాగ్రత్తలతో ఉండాలని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడంలో అధికారులదే కీలకపాత్ర అవుతుందని తెలిపారు. ఎన్నికలలో తమకు నిర్దేశించిన పనులను సమర్థవంతంగా నిర్వర్తించే విధంగా తగిన సలహాలు సూచనలు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ రామ్కుమార్, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, నియోజకవర్గ ఎమ్మార్వోలు రమేష్ ధర్మవరం, నజ్మా భాను తాడిమర్రి, సరస్వతి ముదిగుబ్బ, శివ శంకర్ నాయక్ బత్తలపల్లి, నియోజకవర్గంలోని ఎన్నికలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పిన ద్విచక్ర వాహనం.. వ్యక్తి మృతి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రూరల్ పరిధిలోని చిగిచెర్ల- కందుకూర్ గ్రామాల మధ్య టు వీలర్ లో ప్రయాణిస్తున్న ఓ.దుర్గా ప్రసాద్ (28) అక్కడికక్కడే మృతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మృతుడు దుర్గాప్రసాద్ పట్టణములోని లోని కోటకు చెందిన వ్యక్తిగా గుర్తించామని, ఇతను నిన్నటి రాత్రి దాదులూరు పరుష నిమిత్తం అనంతపురంలో ఉండే బంధువుల ఇంటి వద్దకు వెళ్లేందుకు ధర్మారం నుండి వయా చిగిచెర్ల మీదుగా అనంతపురంకు బయలుదేరడం జరిగిందన్నారు. అతివేగంతో టూ వీలర్ లో ప్రయాణిస్తూ అదుపుతప్పి చిగిచెర్ల-కందుకూరు గ్రామాల మధ్యలో ఓ గుంతలో పడి అనంతరం చెక్ డాం వద్ద గల సిమెంట్ దిమ్మకు తల తగలడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. తదుపరి బంధువులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. మృతుడు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించే వారిని, మృతుడు అవివాహితుడు అని తెలిపారు. తదుపరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# పెనుకొండ నియోజకవర్గ టీడీపీకి భారీ షాక్

**–టిడిపి నుండి వైసిపిలోకి చేరిన పరిగి మండల టిడిపి కన్వీనర్ లక్ష్మిరెడ్డి**
**–సవితమ్మ ఒంటెద్దు పోకడలతో విసిగిపోతున్న టీడీపి క్యాడర్**



**రొద్దం, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల పరిధిలోని బూదిపల్లి గ్రామంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి మరియు పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి.ఉషాశ్రీచరణ్ భర్త శ్రీ చరణ్ రెడ్డి పర్యటనలో భాగంగా శ్రీచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంను బలబరుస్తూ పెనుకొండ నియోజకవర్గం అభివృద్ధి మంత్రి ఉషాశ్రీచరణ్‌తోనే సాధ్యమని పరిగి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్, సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డి నమ్మి టీడీపీ పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన కన్వీనర్‌కి పార్టీ కండువా కప్పి సాదరంగా శ్రీచరణ్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ బి నారాయణ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కలిపి శ్రీనివాసులు, జెట్టి మారుతీ రెడ్డి, కన్వీనర్ తిమ్మయ్య, వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సవితమ్మకు అడుగడుగునా నీరాజనం పలికిన ప్రజలు

**-గ్రామాల్లో సవితమ్మ పై పూలవర్షం**
**-వైసిపి పాలనకు చమర గీతం పాడుదాం**





**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం మునిమడుగు, గుట్టూరు, అమ్మ వారి పల్లి, మోటర్ పల్లి, చిన్నం రెడ్డిపల్లి గ్రామాల్లో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ ప్రచారం మొదలుపెట్టారు. సవితమ్మకు అడుగడుగునా ప్రజలు పెద్ద ఎత్తున నీరాజనం పలుకుతూ పూల వర్షం కురిపిస్తూ గజమాలతో స్వాగతం పలికారు. సవితమ్మ 120 కార్లతో మొదటిరోజు ప్రసారం మొదలు పెట్టారు. ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ మాట్లాడుతూ మునిమడుగు పంచాయతీ అభివృద్ధి జరిగింది టిడిపి హయాంలోనే మునిమడుగు గ్రామానికి గతంలో కరెంటు లేని అంధకారంలో ఉన్న గ్రామానికి మా తండ్రి ఎస్ రామచంద్ర రెడ్డి ఉన్న సమయంలో ఈ గ్రామానికి విద్యుత్ ఏర్పాటు చేసిన ఘనత టిడిపికే దక్కుతుంది. పరిటాల రవి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీలు మరింత అభివృద్ధి చేశారు. అలాగే ఈ గ్రామానికి ప్రధాన సమస్యగా ఉన్న చెరువుగట్టు తెగిపోవడంతో మన అప్పటి ఎమ్మెల్యే బీకే పార్థసారథి చెరువు కట్ట మరమ్మత్తులు చేయించి శాశ్వత పరిష్కారం చూపించారు. గత పాలక ప్రభుత్వంలో ఎమ్మెల్యే శంకర్నారాయణ ఈ 5ఏళ్ళు ఈ గ్రామానికి చేసింది ఏమీ లేదు ఇదే ఈ గ్రామ టిడిపి నేత చిన్న వెంకటరాముడు సర్పంచ్ గా ఉన్న సమయంలో డ్రైనేజీలో రోడ్లు కమ్యూనిటీ హాల్ నిర్మించిన ఘనత టిడిపిది పదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా ఉన్న సమయంలో ఏ అభివృద్ధి నోచుకోలేదు. అధికార పార్టీ వైసీపీ పబ్బం కడుపుకునేదానికి ఇళ్ల పట్టాలు ఇచ్చిన చోట సచివాలయం నిర్మించి దానిని పెండింగ్ పెట్టించిన ఘనత వైసీపీ అధికార పార్టీ నాయకులకి దక్కుతుంది. ఈ గ్రామంలో శాశ్వత పరిష్కారంగా గుట్టూరు గ్రామం నుండి మునిమడుగు చివరి వరకు రోడ్డు నిర్మాణం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తానే పనులు వేగవంతం చేస్తామని కావున వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి గా చేసుకుందామని సవితమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ పై అవగాహన ఉండాలి

**- ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర పర్యవేక్షణ అధికారిని జి ప్రభ, ఎంఈఓ గోపాల్ నాయక్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణ పై అవగాహన తప్పనిసరిగా చేసుకోవాలని, పర్యావరణాన్ని పరిరక్షణ అందరి బాధ్యత అని ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర పర్యవేక్షణ అధికారిని జి. ప్రభ, ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని యశోద కాన్సెప్ట్ స్కూల్లో పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ పై పలు విషయాలను విద్యార్థులకు తెలియజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఎకో క్లబ్ ఆవశ్యకతను, లైఫ్ స్కిల్స్ ను కాలుష్యమును నివారించేందుకు మొక్కలను పెంచాల్సిన ఆవశ్యకత ఉందని వారు తెలిపారు. ప్రతి విద్యార్థి పరిసర ప్రాంతాలలో మొక్కలను నాటి వాటిని జాగ్రత్తగా పెంచి పెద్ద చేసినట్లు అయితే భవిష్యత్ తరాలకు కాలుష్యం అనే కోరల నుండి ప్రజలను కాపాడవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎన్జీసీ కోఆర్డినేటర్ నాగ అనిల్ కుమార్, క్లస్టర్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, రాష్ట్ర ఎన్జిసి టీము, పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్, ప్రిన్సిపాల్ అను ప్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో శుద్ధ జలప్లాంటు

**- ప్రారంభించిన ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి**



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండలం కోడూరు గ్రామపంచాయతీ మొరంపల్లి గ్రామం నందు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి తన సొంత నిధులతో శుద్ధ జల ప్లాంటును ప్రారంభించారు. ఈ శుభ సందర్భంగా మర్యాదపూర్వకంగా చిలమత్తూరు మండల సత్యసాయి సేవా సమితి సభ్యుడు బ్రహ్మానంద రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు సంఘం అధికార ప్రతినిధి సంజీవరాయనిపల్లి ఆంజనేయులు కలవడం జరిగింది. అనంతరం మొరంపల్లి గ్రామ ప్రజలు వసుంధరదేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మేధో శక్తి గుర్తించేందుకే ఆర్ట్ ఎగ్జిబిషన్

**-స్కూల్ కరస్పాండెంట్ భారతి శ్రీనివాస్**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఆర్ట్స్ ఎగ్జామినేషన్ ద్వారా విద్యార్థుల్లోని మేదోశక్తి బయటపడుతుందని లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ భారతి శ్రీనివాస్ అన్నారు. బుధవారం లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులచే ఆర్ట్స్ ఎగ్సిబిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఎల్కేజీ పిల్లలనుండి పదవ తరగతి విద్యార్థుల వరకు తన మేధోశక్తి వలన ఆర్ట్స్ మరియు నమూనాలు వారు చేసిన నమూనాలను వరుసగా పెట్టి ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు ప్రజలు ఆర్ట్స్ ఎగ్జిబిషన్ ని చూసేందుకు బారులు తీరారు. ఇందులో ప్రత్యేకంగా రామ మందిరం నిర్మాణం లాగా చేసిన నమూనా ఎంతగానో ప్రాముఖ్యత గా నిలిచింది. ఈ సందర్భంగా ఆ స్కూల్ కరస్పాండెంట్ భారత్ శ్రీనివాస్ మాట్లాడుతూ. సైన్స్ ఎగ్జిబిషన్ ప్రతి సంవత్సరము పెట్టే వాళ్ళమని ఇందుకు భిన్నంగా ఈ ఏడాది విద్యార్థుల్లో దాగి ఉన్న కలను. వారి ప్రతిభను బయటకు తీయాలని ఉద్దేశంతోనే ఆర్ట్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించామన్నారు.



# 6 నెలల్లో మీ గ్రామానికీ రోడ్డు వేయిస్తా

**-మీ గ్రామ సమస్యలు తీరుస్తా - తెదేపా అభ్యర్థి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ మండలం మునిమడుగు పంచాయితీలోని మోటువారిపల్లిలో పెనుకోండ నియోజకవర్గ తేదేపా జనసేన అభ్యర్థినీ సవితమ్మ బుధవారం సాయంత్రం పర్యటించారు. ఈ సందర్భంగ గ్రామస్థులు ఆమేతో వారి సమస్యలు తెలిపారు. ఈ గ్రామం పుట్టినప్పటి నుండి నీటి సమస్య, రోడ్డు సమస్య, డ్రయినేజి సమస్య మరీ ముఖ్యంగా ఆడ పిల్లల చదువు కు ఇబ్బంది అవుతుందని, నాయకులు వచ్చిన, అధికారులు వచ్చిన ఇలా మా సమస్యలు విని అలా వెళ్ళిపోతునారే తప్ప మా సమస్యలు ఎవరు తీర్చలేదన్నారు. ఖచ్చితంగా తేదేపా గెలుస్తుందనీ, ఆరు నెలలో మీ గ్రామానికి రోడ్డు వేయించి అన్ని సమస్యలు తీరుస్తా అని సవితమ్మ మామీ ఇచ్చారు.

# తండాలలో నీటి సమస్యలు పరిష్కరించాలి



నల్లమాడ, మేజర్ న్యూస్ : వేసవికాలం ప్రారంభం కావడంతో మండలం లోని తండాల్లో తాగునీటి సమస్య నెలకొంటుందని, తాగునీటి సమస్యలు లేకుండా మండల అధికారులు చర్యలు చేపట్టాలని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటుతున్న కారణంగా నీటి సమస్యలు తెలుసుకుంటున్నాయని గ్రామాల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుం డా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే నీటి ఎద్దడి నెలకొన్న గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలన్నారు. అలాగే గీతాంజలి ఆత్మహత్య కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వజ్ర భాస్కర్ రెడ్డి నియామకంపై హర్షం



నల్లమాడ, మేజర్ న్యూస్ : కదిరి పట్టణానికి చెందిన వజ్ర భాస్కర్ రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడంపై మండల ఏపీటీఎఫ్ 1938 సత్య జిల్లా అధ్యక్షులు బడా హరి ప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వజ్ర భాస్కర్ రెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్న నాలు సైతం పొందా రని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వజ్ర భాస్కర్ రెడ్డి నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# సీజ్ చేసిన వాహనాలకు నేడు వేలంపాట : ఎస్ఐ



అగళి మేజర్ న్యూస్ : స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో అక్రమంగా మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన 3 ద్విచక్ర వాహనములను గురువారం ఉదయం 10 గంటలకు అగళి పోలీసు స్టేషన్లో వేలం వేస్తున్నట్లు ఎస్ ఐ వీరేష్ తెలిపారు. సత్య సాయి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఎస్ .ఇ .బి కమిషనర్ ఆదేశాల మేరకు పుట్టపర్తి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సూపరింటెండెంట్ అద్వర్యంలో వివిధ కేసులలో అక్రమంగా మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన 3 ద్విచక్ర వాహనములను వేలం వేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి వున్నవారు సిజ్ చేసిన వాహనాలకు నిర్ణయించిన అప్సెట్ ధరలో 10 శాతం ధరావత్తు రుసుము చెల్లించి వేలంలో పాల్గొనవచ్చున్నారు. ఆ వాహనాలను కొనుగోలు చేసినట్లు ధ్రువీకరణ పత్రాలను అందించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక పోలీసు స్టేషన్లో సంప్రదించాలని అయన కోరారు.

# పి.ఎం.సూరజ్ కింద రూ.12,74 కోట్ల చెక్కు పంపిణీ



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో పి.ఎం. సూరజ్ పథకం క్రింద ఎస్.సి, ఒబిసి, సఫారీ కర్మచారీ కార్మికులకు సంబంధించి 147 మంది లబ్దిదారులకు 12.74 కోట్ల రూపాయలను మెగా చెక్కును డిఆర్ఓ కొండయ్య చేతుల మీదుగా అందజేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పిఎం సూరజ్ క్రింద లక్ష రుణాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి, పుడ చైర్పర్సన్ లక్ష్మి నరసమ్మ, డిఆర్డిఎ.పిడి నరసయ్య, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్ లు పాల్గొన్నారు. అనంతరం లబ్దిదారులకు కేంద్ర సామజిక న్యాయం మరియు సాధికారత శాఖ ద్వారా పలు పథకాల క్రింద రుణాలను అందజేశారు. ఆయుష్మాన్ హెల్త్ కార్డులను పారిశుధ్య కార్మికులకు అందజేశారు. సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు పిపిఈ కిట్లను అందజేశారు.

# టిడిపి కార్యకర్తకు ఆర్థిక సహాయం

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సిద్దారంపురం గ్రామంలో ఆరోగ్యం సరిగా లేక చికత్స పొందుతున్న టీడీపీ కార్యకర్త తలారి కాటమయ్య ను పరామర్శించిన శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి , ఆలం నరసనాయుడు , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్ప గారి రామలింగారెడ్డి వైద్యఖర్చుల నిమిత్తం తలారి కాటమయ్య రూ.10,000 రూపాయలు ఆర్థికసాయం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదిశేషు నాగేంద్ర, చెన్నమయ్య, ఏకం బారి రెడ్డి, హేమంత్, కాట మయ్య, సుబ్రహ్మణ్యం, చిన్న రాజు, రామకృష్ణ, నరసిం హులు, ఆది, భాస్కర్, కొండా, రమేష్ పాల్గొన్నారు.



# జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దాం

**– శాసన సభ్యులు మోపురు గుండ్లు తిప్పేస్వామి**

మడకశిర మేజర్ న్యూస్ : సమ సమాజంలో నారీ మణులను వంటింటేకే పరిమితం కాకుండా కుటుంబ వ్యవహారాల్లో అన్నీ తానే అయ్యి నెట్టుకొస్తున్న వీరికి అండగా నిలిచి అపన్న హస్తం అందించి ఆర్థికంగా ఎదగా లన్న సంకల్పంతో వివిధ వినూత్నపథకాలతో తోడ్పాటు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌ను మరోమారు ఆశీర్వదించి అందలం ఎక్కిం చాలని శాసన సభ్యులు మోపురుగుండ్లు తిప్పేస్వామి పిలుపిచ్చారు. బుధవారం పట్టణంలోని శ్రీషిరిడి సాయి బాబా మందిరం సమీపంలో ప్రభుత్వం మహిళల సంక్షేమ దృష్ట్యా అందించిన వైఎస్సార్ ఆసరా వైఎస్సార్ చేయూత పథకం సంబందించి సభలో మెగా చెక్ ను ఆవిష్కరించి అందజేసారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆసరా, చేయుత పథకాలను మహిళల సంక్షేమా న్ని కాంక్షించి అమలు చేసి అందివ్వడం నారీ మణులకు ముఖ్యమంత్రి జగన్ అందివ్వడంఒక గొప్ప వరం అని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత పథకం ఒక సంజీవిని మొక్క లాగా చాలా మహిళలకు ఉపయోగపడుతున్నాయని కొనియాడారు. కులం , మతం ,రాజకీయ బేదాభిప్రాయలు చూడకుండా అర్హతే ప్రామాణి కంగా జగన్ సర్కారు తీసుకొా ని సంక్షేమ పథకాలను అమ లులో భారతదేశం



లోనే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని బావోగ్వేగంతో అన్నారు. 2024 ఎన్నికలలో కూడా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వస్తున్న బడుగు, బలహీన వర్గాల ఆధ్యుడు జగనన్నకు అండగా నిలిచి పొత్తు పార్టీలకు గుణపాఠం చెప్పే విధంగా మరో మారు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైసిపికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కుంచి టిగ వక్కలిగ కార్పోరేషన్ చేర్ పర్సన్ డాక్టరు నళిని రంగే గౌడు, మున్సిపల్ చేర్ పర్సన్ లక్ష్మీనరసమ్మ,విశేష సంఖ్య లో పార్టీ శ్రేణులు, మహి ళలు,మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి అభివృద్ధి కోసం పని చేస్తా

**– వైసిపి నూతన రాష్ట్ర వైసిపి ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి**

కదిరి, మేజర్ న్యూస్ : వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనను నియమించిన ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డికి, తన నియా మకానికి కృషి చేసిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, ఎంపీ మిథున్ రెడ్డికి, అన్నగా సహకారం అందించిన ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ కు కృతజ్ఞతలను తెలియజేస్తున్నట్లు వజ్ర భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. బుధ వారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిం చారని తెలిపారు. తాను 2010 నుంచి 2019 వరకు వైఎస్ ఆర్సిపి అభివృద్ధికి విశేషంగా కృషి చేయడం జరిగిందన్నారు. 2014, 2019 ఎన్నికల్లో తనకు ఎమ్మెల్యే టికెట్ రావాల్సి ఉన్న అనివార్య కారణాలతో రాలేదని తెలిపారు. గతంలో తాను యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేయడం జరిగిందన్నారు. మళ్లీ వైసిపి అధిష్టానం తనకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించడం మరింతగా బాధ్యత పెరిగిందన్నారు.

సీఎం జగన్మో హన్ రెడ్డి మళ్లీ తన పార్టీలో చేరడం పట్ల ఎంతో అభినందించారని, మీ రాజకీయ భవిష్యత్తుకు పూర్తి సహకారం అందిస్తానని పేర్కొన్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభంజ నానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన వారం దరికీ ప్రత్యేకంగా ధన్య వాదాలు తెలియజేస్తు న్నట్లు వజ్ర భాస్కర్ రెడ్డి తెలిపారు.

# ప్రజా మద్దతు ఓర్వలేక దిగజారుడు రాజకీయాలు

**– ట్రోలింగ్‌తోనే గీతాంజలి ఊపిరిపోయింది**

**– వైసీపీ నాయకుల ఆరోపణ**

గాండ్లపెంట, మేజర్‌న్యూస్ : వచ్చే ఎన్నికలలో ఎన్ని పార్టీలు జత కట్టినా కూడా మళ్లీ వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని, వైసీపీకి రోజురోజుకు ప్రజల మద్దతు పెరుగుతోందని, దీనికి చూసి ఓర్వలేక తెదేపా, జనసేన పార్టీల నాయకులు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని మండల వైసీపీ నాయకులు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్, మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ జక్కల లక్ష్మీనరసింహగౌడ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పుల్లారెడ్డిలు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో మా కుటుంబం బ్రతుకుతోందని, అన్ని పథకాలు అందడంతో పాటు ఇంటి పట్టా కూడా పొందానని తెనాలికి చెందిన బీసీ మహిళ గీతాంజలి ఆనందం వ్యక్తం చేసిందన్నారు. రెండు రోజులు గడవక ముందే తెదేపా, జనసేన సోషల్ మీడియాలో అచారక ట్రోలింగ్ చేయడంతో మనస్థాపానికి గురై ప్రాణాలు పోగొటు ్టకుందని ఆరోపించారు. ఇందుకు నైతిక బాధ్యత ఆ పార్టీలు వహించాలని, ప్రోత్సహించిన వారే బాధ్యులన్నారు. మళ్లీ తెదేపా, జనసేనను ఓడించడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని, అయినా కూడా వారికి బుద్ధిరాలేదని, ఇలాంటి అరాచకాలకు పాల్పడకుం డా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షురాలు గంగోజమ్మ, సర్పంచ్‌లు నాగభూషణరెడ్డి, ఉత్తన్న, రహంతుల్లా, వైసీపీ నాయకులు సికిందర్, రామాంజులురెడ్డి, అత్తార్ అసీఫ్, విజయ్‌కుమార్‌రెడ్డి, స్కూల్ కమిటి చైర్మన్ హరిప్ర సాద్‌రెడ్డి, నిసార్, మహ బూబ్‌బాషా పాల్గొన్నారు.



# ఘనంగా పోషణ పక్వాద ఉత్సవాలు



అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని ఐసిడి ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పోషణ పక్వాడ ఉత్సవాలు ఐ సిడిఎస్ సూపర్వైజర్ గం గాదేవి ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహిం చారు. కొట్టువారిపల్లి సెక్టార్ పరిధిలోని అన్ని గ్రామాలలోని అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్వాడ ఉత్స వాలు ఘనంగా నిర్వ హించారు. సూపర్వై జర్ గంగాదేవి మాట్లా డుతూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో మంచి పౌష్టికాహారం అందించాలని ఉద్దేశం తో కోట్లాది రూపా యలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నట్లుతెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారుల కు, గర్భవతులు, బాలింతలకు ప్రత్యే కంగా పౌష్టికాహారం అంగన్వాడి కార్యకర్తల ద్వారా అందిస్తుంద న్నారు. రక్తహీనత తో బాధపడుతున్న వారికి కోడిగుడ్డు, బాలామృ తం తదితరు పోషకా హారాలు అందిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఈనెల 23 వరకు అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి కార్యకర్తలు, ఆయాలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొ న్నారు.

# పౌష్టికాహారంపై బాలింతలకు అవగాహన

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పోషికాహార పకోత్సవాలు పురస్కరిం చుకొని చిలమత్తూరు మండల పరిధిలోని కోడూరు సెక్టర్.చిన్నపరెడ్డి పల్లి అంగన్వాడి కేంద్రంలోని బుధవారం పౌష్టికాహారం విశిష్టతపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి హిందూపురం ఐసిడిఎస్ సిడిపిఓ రెడ్డి రమణమ్మ సూపర్వైజర్ సునీత బాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ రెడ్డి రమణమ్మ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు బాలింతలకు మూడు నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లల పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆకుకూరలు కూరగాయలు చిరుధాన్యాలు మినుములు వంటి పదార్థాలను తీసుకో వాలని సూచించారు 1000రోజులు ప్రాముఖ్యత గర్భవతి నుండి రెండు సంవత్సరాలు పిల్లలకు వారి పోషణ పౌష్టికాహార ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ మండలంలో వైసిపికి దెబ్బ మీద దెబ్బ..

**– రూరల్ మండలంలో టిడిపి కు విశేష ఆదరణ – వరుసగా పార్టీని వీడుతున్న నాయకులు**

**– 50కుటుంబాల వారు టిడిపిలో చేరిక – ఎమ్మెల్యే సోదరుల తీరుతోనే ఈ చేరికలన్న పరిటాల సునీత**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండల పరిధిలో వైసీపీకి దెబ్బ మీద దెబ్బ పడుతోంది. వరుసగా వైసిపి నాయకులు ఆ పార్టీని వీడుతున్నారు. తాజాగా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన 50 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఇవాళ ఉప్పరపల్లి గ్రామంలో పర్యటించగా.. ఆమె సమక్షంలో వారు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతపురం రూరల్ మండల పరిధిలో వైసీపీ నాయకుల దౌర్జన్యాలు, ఏ పని చేసినా అందులో అడ్డు తగలడం వంటి పరిణామాలతోనే పార్టీ మారుతున్నట్లు నాయకులు తెలిపారు. పార్టీ కోసం కష్టపడితే తమకే అన్యాయం చేశారంటూ వారు వాపోయారు. తెలుగుదేశం పార్టీ హయంలో ఏ రోజు తాము ఇబ్బంది పడలేదని గుర్తు చేసుకున్నారు. అలాంటి పార్టీలో ఉండడం కంటే తెలుగుదేశం పార్టీలో ఉండటమే మేలన్న అభిప్రాయంతో పార్టీ మారినట్లు చెప్పారు. మరోవైపు మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ దందాలతో అనంతపురం రూరల్ మండల పరిధిలో



ఎమ్మెల్యే సోదరులు చేసిన ఆగడాలు అన్ని ఇన్ని కావని విమర్శించారు. అందుకే ఆ పార్టీ నాయకులం తా ఎమ్మెల్యే తీరుతో విసిగిపోయి టిడిపిలోకి వస్తు న్నట్లు చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఇంకా చాలామంది నేతలు తమ పార్టీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు. ఎవరైనా సరే పార్టీలోకి వస్తే వారికి అండగా ఉండే బాధ్యత మాది అంటూ సునీత వారికి భరోసా ఇచ్చారు.

# ప్రజా శ్రేయస్సు కోసమే రాజకీయ ప్రవేశం

**– కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి సురేంద్ర బాబు**

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పురాభివృద్ధికి పాటుపడేందుకే రాజకీయ రంగ ప్రవేశం చేసి పల్లెబాట పట్టినట్లు ప్రజాస్పందనను తెలుసుకునేందుకు పల్లె ముంగిట మీ ముందుకు వచ్చానని కళ్యాణదుర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.



బుధవారం కళ్యాణదుర్గం మండలం పరిధిలోని మల్లికార్జున పల్లి, ఇట్లంపల్లి, చాపరి ఉలికల్లు పలు గ్రామాలలో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఆయా గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేపట్టి తెలుగుదేశం పార్టీ బలోపేతానికై ప్రజాభిమానంతో కూడిన ఈ మీ ఆదిరాభిమానాలతోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషిచేసి సమాజ అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధిని ఆశించే ప్రతి ఒక్కరూ టిడిపిని ఆదరించి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పర్యటించిన అమలు లేని సురేంద్రబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ క్రమంలో పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సురేంద్ర బాబు దృష్టికి తీసుకెళ్లగా సురేంద్రబాబు స్పందిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే కళ్యాణదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తీర్చే బాధ్యతగా నేను ముందుండి చర్యలు తీసుకుంటానని ఇందులో ఎటువంటి సందేహాలు పడాల్సిన అవసరం లేదని అయితే గ్రామాభివృద్ధి కోసం మీ వంతుగా చేయాల్సినది ఏమిటంటే ప్రజా శ్రేయస్సుకు బాగుకోసం గ్రామ అభివృద్ధి కోసం అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీని ఆదరించి గెలిపించాల్సిన ప్రథమ కర్తవ్యం మీ ముందుందని ఈ సందర్భంగా ఆమిలినేని సురేంద్రబాబు ప్రజలకు తెలియజేశారు. అమిలినేని సురేంద్రబాబు చేపట్టిన వివిధ గ్రామాల పర్యటనను ప్రజలు విశేషంగా ఆదరిస్తూ ఘనంగా స్వాగతం పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకుని మా వంతుగా మీకు సహకారం అందిస్తామని వివిధ గ్రామాల ప్రజలు, నాయకులు తెలియజేయడం గమనార్హం.

# ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు

**– జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లింలకు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలతో ప్రజల నడుమ శాంతి సామరస్య భావనలు వెల్లివిరుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ పవిత్ర మాసం ముస్లిం సోదర సోదరీమణుల జీవితాలలో ఆనందం, శాంతి మరియు శ్రేయస్సును తీసుకురావాలని...జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని ఎస్పీ ఆకాంక్షించారు. రంజాన్ ప్రార్థనలకు మసీదులకు వెళ్లొచ్చే సమయంలో ఏదైనా సమస్య ఎదురైనా, ఇబ్బంది కల్గినా వెంటనే డయల్ 100/112 లేదా తన ఫోన్ నంబర్ 9440796800 కు సమాచారం చేరవేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## గీతాంజలి మృతికి
# మెట్టు గోవిందరెడ్డి నివాళి

**– దుర్గంలో కొవ్వొత్తుల ర్యాలీ**



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** సోషల్ మీడియా వేధింపులు తట్టుకోలేక, అవమానాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకున్న గీతాంజలి మృతికి రాయదుర్గం వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సంఘీభావం తెలిపారు. బుధవారం రాయదుర్గం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి వినాయక సర్కిల్ వరకు మెట్టు గోవింద్ రెడ్డి బృందం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వినాయక సర్కిల్లో మెట్టు గోవింద్ రెడ్డి ప్రసంగిస్తూ కొంతమంది మహిళల పట్ల గౌరవం లేక , మహిళలను వేధిస్తూ, మహిళల ఆత్మ గౌరవాన్ని కించపరిచేలా సోషల్ మీడియా వేదికగా మహిళలపై అసభ్యకర పోస్టులు పెట్టడంతో గీతాంజలి అనే యువతి మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నట్లు మెట్టు గోవింద్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి మహిళలకు అండదండలుగా ఉండడంతోపాటు మహిళలకు సంక్షేమ పథకాలు అందించడం, మహిళలకు చట్టసభల్లో రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శక్తివంతునీయ లేకుండా కృషి చేస్తుందన్నారు. అయితే రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ అల్లరి చిల్లరి వెదవలు ఒక యువతిపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా వీడియోలను పంపుతూ, వేధింపులకు గురి చేయడంతో మన రాష్ట్రంలో గీతాంజలి యువతి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన అన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని రాయదుర్గం వైసీపీ మహిళా నాయకురాలు, కార్యకర్తలతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఆమెకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఓపి కేంద్రం ప్రారంభం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఇన్ పేషంట్, అవుట్ పేషెంట్ నమోదు కేంద్రాన్ని నేడు పునః ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు పురుషులకు ప్రత్యేకంగా ఆరు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కుందుర్పి, శెట్టూరు, రాయదుర్గం



## శ్రీవారి బ్రహ్మోత్సవాలు
# అత్యంత వైభవంగా నిర్వహిద్దాం

**– ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. సిద్దారెడ్డి**

**కదిరి, మేజర్‌న్యూస్ :** శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను ఈ సంవత్సరం కూడా అత్యంత వైభవంగా నిర్వహిద్దామని ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. సిద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఖాద్రీ నృసింహాలయంలో బ్రహ్మోత్సవాల నిర్వహణపై ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. సిద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, కదిరి డీఎస్పీ శ్రీలత, ఆర్డీఓ వంశీక్రిష్ణ, గుడిసె దేవానంద్‌లు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు పక్షం రోజుల పాటు జరగను న్నాయని, స్వామి భక్తులు లక్షలాది మంది బ్రహ్మోత్సవాలకు హాజరవుతారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక చలపతినాయుని సత్రంను నిర్మించుకోవడం, ఆపై భక్తులకు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. టిడిడి కళ్యాణ మండప ఆవరణాన్ని శ్రీవారికి అనుసంధానం చేస్తామన్నారు. అంతే కాకుండా శ్రీవారి భృగుతీర్థంకు పనులు ప్రారంభించి పూర్తి అయ్యే సమయంలో భారీ వర్షాలతో కోనేరు పూర్తిగా దెబ్బతినడం జరిగిం దన్నారు. కోనేరు పున:నిర్మించు కొ ందామని చర్యలు చేపట్టినా ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే నేడు స్వామి భక్తులకు అందుబాటులోకి తీసుకురాలేక పోయామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా స్వామి వారి భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామని ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# గీతాంజలి కుటుంబానికి అండగా ఉంటాం : ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్

## – కదిరిలో కొవ్వొత్తుల ప్రదర్శన

కదిరి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా వేధింపులకు బలైన గీతాంజలి కుటుంబానికి ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రజలు అండగా ఉంటారని కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. బుధ వారం రాత్రి పట్టణం లోని అంబేద్కర్ కూడలిలో మానవహారంగా ఏర్పడి గీతాంజలి ఆత్మకు శాంతి కలగా లని కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మంచిని ఓరువలేక టిడిపి సోషల్ మీడియా వేధిం పులకు గురిచేస్తుందని ఆరోపించారు. జగనన్నతోనే మళ్లీ రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని ఆ విషయాన్ని ప్రజలు గమనించారని దీనిని చూసి ఓర్వలేక సోషల్ మీడియా లో తెలుగుదేశం పార్టీ నాయకులు పెట్టిన పోస్ట్ కారణంగానే గీతాంజలి ని బలి తీసుకున్నారని ఆరోపించారు. నిందితులకు కఠినంగా శిక్ష పడే వరకు పోరాడుతామని పేర్కొన్నారు.



కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులు రెడ్డి, వైసిపి నాయకులు పరికి సాధిక్, సాదత్ అలీ ఖాన్, వైస్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# కేశవ్‌కు ఓటమి ఖాయమైంది..

- అందుకే ప్రలోభాల పర్వం మొదలెట్టారు
-ఏమి చేసామో చెప్పుకునే పరిస్థితి టీడీపీకి లేదు
-గత ఎన్నికల్లో కూడా ఇంటి పట్టాల పేరుతో మోసం చేశారు
-వచ్చే ఎన్నికల్లో ఉరవకొండలో వైస్సార్సీపీ జెండా ఎగరవేయడం ఖాయం
-విలేకరుల సమావేశంలో వైస్సార్సీపీ నేతలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో వైస్సార్సీపీ సమన్వయకర్త వై. విశ్వేశ్వరరెడ్డి చేతిలో ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కు ఓటమి ఖాయమైందని ఆ భయంతోనే ఎన్నికల షెడ్యూల్‌కు ముందే నియోజకవర్గంలో ప్రలోభాల పర్వం మొదలు పెట్టాడని వైస్సార్సీపీ నేతలు అన్నారు. నియోజకవర్గంలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు టీడీపీ చేపట్టిన చీరల పంపిణి పై వైస్సార్సీపీ నేతలు మండిపడ్డారు. బుధవారం స్థానిక వైస్సార్ కాంగ్రెస్ కార్యాలయంలో ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ శ్రీనాత్ రెడ్డి, జెడ్పిటిసి పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, సర్పంచ్ లలిత, కమ్మ, కురుబ, ఎంబిసి కార్పొరేషన్ల డైరెక్టర్లు తేజోనాథ్, గోవిందు, వెంకటేష్, పట్టణ, రూరల్ కన్వీనర్లు ఏసీ ఎర్రిస్వామి, సుంకన్న, కమిటీ సమన్వయకర్త ఓబన్న, నేతలు అశోక్ కుమార్, మీనుగ బసవరాజు తదితరులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గా గెలిచిన పయ్యావుల కేశవ్ గడిచిన ఐదేళ్లు కనిపించకుండా పోయాడని విమర్శించారు. ప్రజలకు తాను ఏమి చేశానో చెప్పుకోలేని కేశవ్ తాయిలాలు ఇచ్చి అడ్డదారిలో గెలవటం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఇంటింటికీ తాయిలాలు పంచుతూ ఓటర్లను ఎందుకు మభ్యపెడుతున్నారని మీ గత పాలనపై గ్యారెంటీ లేకనా లేక చంద్రబాబును ప్రజలు నమ్మకం లేదన అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో కూడా గెలవలేమని తెలుసుకున్న పయ్యావుల కేశవ్ ఇళ్ల పట్టాలు పంపిణీ అని చెప్పి దొంగ పట్టాలు పంచి ఓట్లు దండుకున్నాడని ఆరోపించారు. అప్పుడు మోసం తో గెలిచిన పయ్యావుల నాలుగేళ్ళ 9 నెలలు కనిపించకుండా పోయాడన్నారు. కనీసం కరోన సమయంలో కూడా బయటకు రాని మానవత్వం లేని మనిషి కేశవ్ అని పేర్కొన్నారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని అప్పుడే డ్రామాలు మొదలెట్టారని చెప్పారు. పయ్యావుల కేశవ్ నువ్వు చీరలు కాదు కదా తులం బంగారు పంచి పెట్టినా ప్రజలు మాత్రం నిన్ను నమ్మరనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉరవకొండ గడ్డపై వైస్సార్సీపీ జెండా ఎగరడం ఖాయమని విశ్వేశ్వరరెడ్డి ఎమ్మెల్యే గా గెలవగడం ఖాయమైందన్నారు. ప్రజలు, ముఖ్యంగా మహిళలు టీడీపీ ప్రలోభాలకు లొంగవద్దని చీరలు ఇస్తే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వన్నప్ప, జేసిఎస్ కన్వీనర్ అసిఫ్, కో అప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, మహిళా నాయకులు వసంతమ్మ, నిర్మలా నాయక్, నాయకులు వ్యాసపురం ఉలిగప్ప, ప్రసాద్ నాయక్, వెంకటేష్ నాయక్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన యూనిక్ మిల్లెట్‌ను

# ప్రారంభించిన వై.మధుసూదన్ రెడ్డి

## -రూ.10లకే చిరుధాన్యాల జావ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** చిరుధాన్యాల సాగుతో రైతుకు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాకారం అవుతుందని కాంగ్రెస్ నాయకులు వై. మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం అనంతపురం బళ్లారి జాతీయ రహదారి పక్కన ఎం సి భవన సముదాయంలో నూతన యూనిక్ మిల్లెట్ మాల్ట్ ప్రారంభోత్సవానికి వై. మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాల్ట్ నిర్వాహకులు జయ కృష్ణ వై మధుసూదన్ రెడ్డిని సాదర స్వాగతం పలకగా ఆయన యూనిక్ మిల్లెట్ మాల్ట్ ను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజ జీవన శైలిలో మనం ప్రతినిత్యం ఏదో రూపంలో మన శరీరానికి హాని చేసే పదార్థాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీంతో మన ఆరోగ్యం పట్ల మన వంతు బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పూర్వీకులు ఆరోగ్య రహస్యమైన చిరుధాన్యాలతో తయారుచేసిన యూనిట్ మిల్లెట్ మాల్ట్ ( చిరుధాన్యాల జావ ) ప్రారంభించినట్లు చెప్పారు. ప్రకృతి ప్రసాదించిన ఔషధ గుణాల సమ్మిళితమైన తిండి గింజలు, ఆరోగ్య గుళికలు తింటూ ఆరు నెలల నుంచి రెండేళ్లలో ఎవరైనా వారి వ్యాధుల నుంచి ఉపశమనం పొందే అవకాశం ఉందన్నారు. చిరుధాన్యాలు పోషకాలు అందించడమే కాకుండా శరీరం నుంచి రోగాలను తొలగించి దేహాన్ని శుద్ధి చేస్తాయని తెలిపారు. యూనిట్ మిల్లెట్ మాల్ట్ వినియోగం వలన డయాబెటిస్, బిపి, గ్యాస్ ట్రబుల్, అజీర్ణం, అరికాళ్ళ మంటలు, నిద్రలేమి సమస్య, లాంటి జుట్టు రాలడం, రక్తహీనత, నరాల బలహీనత, ఆయాసం, చర్మ సౌందర్యం, కండరాల నొప్పి, శరీర వేడి, రోగనిరోధక శక్తి, అధిక బరువు లాంటి సమస్యల కు ఉపశమనం కలిగించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాబార్డ్ నిధులతో 1.31 లక్ష వ్యయం తో నూత నంగా అదనపు తరగ తి గదులను బుధ వారం కదిరి శాసన సభ్యులు డాక్టర్ పివి.సిద్దారెడ్డి ప్రారం భించారు. పాఠశాల ఉపాధ్యాయలు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి నిరంతరం రాష్ట్ర అబివృద్ధికి కృషి చేశారని, విద్యా రంగం లో ఎనలేని సేవలు అందించారన్నారు. అందరికీ విద్యా వ్యవస్థ ను అందు బాటులోకి తీసుకు వచ్చారని, ప్రభుత్వ పాఠశాలను సైతం ప్రైవేట్ పాఠశాలలుకు దీటుగా అభివృద్ధి చేశారని, సామాన్యులు కీ సైతం న్యాయం చేస్తు న్న ఘనత మన ప్రబుత్వందనీ తెలిపారు. కార్యక్రమంలో యువ నాయకులు సానే హరి నాథ్రెడ్డి, డైరెక్టర్ ఆది మూర్తి, ఉపాధ్యా యులు శ్రీనాథ్ రెడ్డి, సుబహన్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నతోనే సామాజిక న్యాయం : ఎంపీటీసీ



నల్లచెరువు, మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే సామాజిక వర్గాలకు న్యాయం జరుగు తుందని పి.కొత్తపల్లి ఎంపీటీసీ బొంత మాధవీ లత అన్నారు. బుధవారం వైఎ స్సార్సీపీ ఎన్నికల ప్రచారం లో భాగంగా కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ పి కొత్తపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిం చారు. అయనకు ఎంపీటీసి అధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. తన నివాసంలో పుష్ప గుచ్ఛం అందించి, శాలవలు కప్పి సన్మానించారు. అలాగే సర్పంచ్ సరితా రెడ్డి తో కలిసి ఘన స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ జగనన్న వల్లే సామా జిక వర్గాలకు న్యాయం జరుగుతుందని, పేద లకు న్యాయం జరగాలి అంటే జగన్నని మళ్ళీ ముఖ్య మంత్రి చేసు కోవాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, లింగాల లోకేశ్వర్ రెడ్డి, జట్పిటిసి అనితా విశ్వనాథ్ రెడ్డి, డైరెక్టర్ దశరథ నాయుడు, హరి ప్రసాద్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి, సోమిరెడ్డి, ఆనంద్ రెడ్డి, ఎంపీటీసీ సమియా, రమణా రెడ్డి, హైటెక్ రమణ, పూజిత రెడ్డి, శన్నూ రెడ్డి, శరణ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 20 కుటుంబాల వైసీపీలోకి చేరిక..

తాడిపత్రి మేయర్ న్యూస్: తాడపత్రి పట్టణంలోని 17వ వార్డు నందు రాగి తోట పాలెం కు చెందిన 20 కుటుంబాలు టిడిపి వీడి వైఎస్ఆర్సిపి పార్టీలోకి బుధవారం చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కార్యకర్తలకు వైసీపీ కండువా కప్పి సాధర్వంగ ఆహ్వానించారు. కార్యకర్తలకు, నాయకులకు ఎప్పటికీ ఎన్నంటూ ఉంటానని ఆయన తెలిపారు. కార్యకర్తలు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులై వైఎస్ఆర్సిపి పార్టీలు చేరుతున్నట్లు కార్యకర్తలు తెలిపారు.



## అనుమతులు లేకుండా విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ ఎలా చేస్తారు?

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలం గోరిదిండ్ల గ్రామంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అనుమతులు లేకుండానే విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేసి ప్రజలను మభ్యపెడుతున్నారని టిడిపి నాయకులు విమర్శించారు. బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ఆత్మకూరు మండల ప్రజలలో తనపై వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మిస్తామని చెప్పి రైతులు, ప్రజలు ఓట్లు వేయించుకొని మళ్లీ ఎమ్మెల్యేగా గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే మభ్యపెట్టె ప్రయ త్నాలను ప్రజలందరూ గమనిస్తున్నారని, తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. 55 నెలలు నిద్ర మత్తులో ఉండి ఇప్పుడు ఆత్మకూరు ప్రజలకు తాగునీరు అందిస్తాం సాగునిరు అందిస్తామని చెప్పే మోసపు మాటలను ప్రజలు



నమ్మరని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పరిటాల సునీతమ్మ గెలుపుతోనే ఆత్మకూరు మండల ప్రజల అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశు రామ్, టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ కుళ్లాయ ప్ప, బాలనాయక్, అంకె ఆనంద్, పోతన్న పాల్గొన్నారు.

## కాజేసిన ఆలయ సొమ్మును రికవరీ చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని పాతవూరు చౌడేశ్వరి దేవాలయం ఆదాయానికి సంబంధించి అవినీతి అక్రమాలకు పాల్పడిన గత ప్రెసిడెంట్ పుల్లా వెంకటేశ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చౌడేశ్వరి ట్రస్టు ప్రస్తుత ప్రెసిడెంట్ నాగరాజు కోరారు. బుధవారం నగరంలోని మునిసిపల్ అతిథిగృహంలో మీడి యాతో ఆయన మాట్లాడారు. చౌడేశ్వరి దేవాలయానికి సంబంధించి 11 గదులను అద్దెకు ఇచ్చారని, ఆ షాపుల అద్దెలను అప్పటి ట్రస్టు ప్రెసిడెంట్ పుల్లా వెంకటేశ్ వసూలు చేస్తున్నారన్నారు. దేవాలయ గదుల అద్దెలు వసూల్కైన నగదు కోసం గుత్తి రోడ్డులోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో జాయింట్ అకౌంట్ (ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్) చేశారన్నారు. దీనితోపాటు మరో వ్యక్తిగత అకౌంటు కూడా ఉందన్నారు. ఈ రెండు అకౌంట్ల కింద బ్యాంకు యాజమాన్యంతో



కుమ్మక్కై సెల్ఫ్ చెక్కుల కింద రూ.40 లక్షల దాకా డ్రా చేశారని ఆరోపించారు. ఈ సొమ్ము గురించి అడిగితే ఇష్టానుసారంగా మాట్లా డుతున్నారని, ఇష్టమొచ్చిన వారికి చెప్పుకోండని, నన్నెవరకు ఏమీ చేయలేరంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నాడన్నారు. ప్రెసిడెంట్ చేసిన అవినీ తి అక్రమాలపై కలెక్టర్ దృష్టికి తీసుకె ళ్లగా.. దేవాదాయ శాఖకు బదలాయించార న్నారు. ఆ శాఖ అధికారులు కూడా రికార్డుల గురించి ఆరా తీయగా.. వారికి సైతం లెక్కలు చూపడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధి కారులు స్పందించి గత ప్రెసిడెంట్ పుల్లా వెంకటేశ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని, సొమ్ము రికవరీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వైసిపి శింగనమల పరిశీలకునికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: శింగనమల నియోజకవర్గం వైసిపి పరిశీలకునిగా నియమితులైన వైసిపి సీనీయర్ నాయకులు రమేష్ రెడ్డి నీ పసుపులేటి సందీప్ రాయల్ , పసుపులేటి పద్మావతి లు బుధవారం మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచాల అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంతరం వారు మట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివ రెడ్డి నాయకత్వంలో వైసిపి సమన్వయకర్త వీరాంజనేయులు గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు.

## కవయిత్రి మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షనీయం

### – వైయస్సార్ టిఎఫ్ వ్యవస్థాపకుడు ఓబుళపతి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కుమ్మర శాలివాహన ఆడపడుచు, తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ 584 వ జయంతిని బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులు ఆమె జీవిత చరిత్ర గురించి తెలిపారు. ఆమె కవిత్వం గురించి కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఓబుళపతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మొదటి సారి మొల్లమాంబ జయంతి ని అధికారికంగా నిర్వహించడం రాష్ట్రం లోని కుమ్మర శాలివాహన అందరికీ చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి వై. యస్.జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ముస్లింల ఆదరణ మరువలేనిది

### – కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులను కలవడం వారు తనపై చూపిన ఆదరణ మరువలే నిదని శాసనసభ్యులు సోదరులు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గత కొద్ది రోజులుగా మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచార కార్య క్రమంలో భాగంగా బుధవారం ముస్లింలు అధికంగా నివసించే గేటు కొట్టాలు, పాత ఊరులో చేపట్టిన ప్రచార కార్యక్రమానికి ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలివ చ్చారు. తమకు పవిత్రమైన రంజాన్ మాసంలో తమతో కలవడం ఆనందంగా ఉందని ముస్లింలు తెలిపారు.

తమ ప్రాంతానికి వచ్చిన వెంకటకృష్ణారెడ్డిని పూలమాలతో సత్క రించారు. అనంతరం మండల మండల వ్యాప్తంగా ముస్లింలు ఎదుర్కొంటున్న సమ స్యలను ఆయన దృష్టి కి తీగ వాటి పరిష్కా రానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి టిసి తిరుమల సేవే నాయక్, వైకాపా సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరు నారాయ ణరెడ్డి, మండల కన్వీనర్ సివి నారాయ ణరెడ్డి, సర్పంచు లక్ష్మీదేవి చంద్ర యుడు, కో ఆప్షన్ సభ్యులు చిన్న బాల ముని, వైకాపా సీనియ ర్ నాయకులు కుళ్లా యప్ప పాల్గొన్నారు.

## సీమంతం కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే వైటి

మడకశిర మేజర్ న్యూస్ : భగవంతుడి ఆశీర్వాదంతో ఆయురారోగ్యంతో పండిం టి శిశువుకు జన్మనిచ్చేలా సుఖ ప్రసం జరగాలని ఆకాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి మహిళను ఆశీర్వ దిం చారు. బుధవారం మండల పరిధి లోని ఏఆర్ రొప్పం



గ్రామంలో వుంటు న్న వైఎస్ ఆర్సిపి నాయకులు తిప్పే స్వామి కుటుంబ సభ్యులతో కూడి తన కుమార్తె శ్రావణి శ్రీమంతం కార్యక్రమం నిర్వ హించారు. ఈ సంధర్భంగా తిప్పేస్వామి ఆహ్వానాన్ని అందుకొని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి వై సి గోవర్ధన్ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ డాక్టరు నళిని రంగేగౌడ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బి. శివకుమార్, గుడిబండ జడ్పిటిసిసభ్యులు భూతరాజు, సర్పంచ్ అంజన్ మూర్తి, మాజీసర్పంచి కల్లు మరి శ్రీరాములు, పార్టీ నాయకులు కృష్టప్ప, శ్రీనివాసరెడ్డి, డీలర్లు మంజునాథ్, జగన్నాథ్ రెడ్డి, ఫణియాదవ్, నగేష్, రఘు, ఈశ్వర్, వేణు, హాజరయ్యారు.

## బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని భగత్ సింగ్ నగర్ 10,11వ వార్డు నందు బాబు షూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం టిడిపి రజక సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డులో ప్రజలను పలకరిస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. పార్టీ కార్యకర్తల తో కలిసి వార్డులో ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఉన్నా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ పర్యటించారు. అలాగే దేశ రాజకీయాల్లో ప్రజల భవిష్యత్తు గ్యారెంటీ ఇవ్వగల ఏకైక వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని అలాగే అన్ని వర్గాలు అభివృద్ధి చెందేలా మేనిఫెస్టో ప్రకటించారని ప్రజలకు వివరిం చారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్ర బాబు ఎంతో అవసరమని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, టిడిపి నాయకులు,జేసీ అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులను వేధిస్తున్న కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకావాలి : ఎస్ఎఫ్ఐ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: విద్యార్థినిలను ఫీజుల పేరుతో వేధిస్తున్న ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని జేఎన్టీయూఏ రిజిస్ట్రార్ శశిధర్ కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ మాట్లడుతూ 2023–24 విద్యా సంవ్సవరం సంబంధించి అనంతపురం జిల్లాలో ఉన్న ఎస్ఆర్ఐటి, అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలకు సంబంధించిన విద్యార్థులు ప్రభుత్వం అదించవలసిన వసతిదీవెన, విద్యా దీవెన పథకాలు విద్యార్థి తల్లి అకౌంట్ కి పడవలసి ఉండగా ఇప్పటివరకు డబ్బులు ప్రభుత్వం జమ చేయలేదన్నారు. కాని ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం విద్యారులను వేధింపులకు గురి చేస్తు మీరు మొత్తం ఫీజు కడితేనే మమ్మిల్ని ఎం ఐ డి పరీక్షలకు అనుమతిస్తాం ల్యాబ్ పరీక్షలకు అనుమతిస్తామని, ఇంటర్నల్ మార్క్స్ వేస్తాం అని కట్టని పక్షంలో ఫెయిల్ చేస్తామని వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్న ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం పథకాల వసతి దీవెన విద్య దీవెన డబ్బులు తల్లి ఖాతాల్లో జమ అయిన తర్వాతనే ఫీజులు తీసుకోవాలని ఫీజులతో సంబంధం లేకుండా పరీక్షలకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులను కలుపుకొని జేఎన్టీయూని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్దు, తరిమెల గిరి, శివ, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.






## కరాటే విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో కియో జపాన్ షాటోకాన్ కరాటే డు అసోసి యేషన్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం మాస్టర్ అక్బర్ అలీ నిర్వ హించిన కరాటేబెల్ట్ ఎగ్జామినేషన్ కి విద్యార్థిని విద్యార్థులు ప్రశంస పత్రాల అందజేశారు. పంచెస్, కిక్స్, కథాస్ టైల్స్ బ్రేకింగ్స్ విత్అవుట్ బ్యా లెన్స్ స్టోన్ బ్రేకింగ్ అమ్మాయిలు ప్రత్యే కంగా చేసిన నాన్ చాక్ రొటేషన్ అబ్బుర పరిచాయి. వీరందరికీ కరాటే డిస్ట్రిక్ట్ ప్రెసి డెంట్ అక్బర్ అలీ చేతులమీదుగా 11 మంది విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాన్ని బెల్ట్ ని అందజేశారు. వారిలో ఎల్లో బెల్ట్ సాధించిన విద్యా ర్థులు ఫిజా, నిక్కత్ అంజూమ్, మిస్వాద్, సుజిత్, ఆరంజ్ బెల్ట్ సాధించిన విద్యార్థి కార్తీక్, గ్రీన్ బెల్ట్ సాధిం చిన విద్యార్థి అసద్, రెండవ బ్రౌన్ బెల్ట్స్ సాధించిన విద్యార్థులు రామ్ చరణ్, నాజీష్, దీక్షిత్, మూడవ బ్రౌన్ బెల్ట్ సన్న సాధించారు. శిక్షణ ఇచ్చిన మాస్టర్ అక్బర్ అలీ నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచులు రియాజ్ వసుంధర, పవన్ హారిక విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కందికుంట యశోదాదేవి ఇంటింటా ప్రచారం



కదిరి, మేజర్న్యూస్ : కదిరి తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కంది కుంట వెంకటప్రసాద్కు మద్దతుగా గత 15రోజులుగా కందికుంట యశోదాదేవి జోరుగా ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగిస్తు న్నారు. బుధవారం పట్టణ పరిధిలోని 9 వార్డులో ఇంటింటా ప్రచార కార్యక్రమానికి కందికుంట యశోదాదేవి రాగా.. మహిళలు, వార్డు తెదేపా నాయకులు 'అక్క'కు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్తున్న యశోదాదేవికి ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తోంది. ఇంటింటికి వెళ్తున్న సమయంలో ప్రేమాభి మానాలతో కందికుంట యశోదాదేవి పలుకరిస్తూ.. ప్రచారాన్ని కొనసాగించారు. ఇంటింటా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. వచ్చే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ను గెలిపించాలని కోరారు. కదిరి ప్రజల అభివృద్ధికి పాటు పడే నేత కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. మీ మద్దతు ఓట్ల రూపంలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కందికుంట వెంకట ప్రసాద్ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు పర్వీన్భాను, వార్డు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాల కవాతు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆత్మకూరు మండలం తోపుదుర్తి, సనప, మదిగుబ్బ, బి.యాలేరు గ్రామాలలో ఈరోజు కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఇటుకలపల్లి సి.ఐ నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలోని ప్రధాన రహదారులలో మరియు ముఖ్యమైన కాలనీల గుండా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. అనంతపురం రూరల్ సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం



**లేపాక్షి మేజర్ న్యూస్:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్ణం రమానందన్ సేవలు అద్భుతం, అమోఘం , అనిర్వచనీయం అని రూరల్ సీఐ ఈరన్న, తాసిల్దార్ బాల నరసింహులు ,ఎంపీడీవో వాసుదేవ్ గుప్తాలు పేర్కొన్నారు. లేపాక్షి దుర్గ వీరభద్రాలయంలో మహాశివ రాత్రి ఉత్సవాలు ఘనంగా విజయవంతం కావడంతో లేపాక్షి అన్నదాన కమిటీ సభ్యులు బుధవారం సాయంత్రం సన్మాన కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎన్నడూ లేనటువంటి విధంగా ఈసారి భారీ జన సందోహం మధ్య సాంస్కృతిక కార్యక్రమాల తో పాటు, వివిధ మనోరంజన కార్యక్రమాలు నిర్వహించడంతో పెద్ద ఎత్తున ఉత్సవాలు విజయవంతం అయ్యాయన్నారు. దేవాలయంలో విద్యుత్ దీపాలంకరణ సుం దరమైన పూల అలంకరణ దుర్గా వీరభద్ర స్వాముల ప్రత్యేక అలంకరణలతో దేవాలయా నికి వచ్చిన భక్తులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారని వారు పేర్కొన్నారు. సేవా భావం కలిగిన వ్యక్తిగా దేవాలయ చైర్మన్ కరణం రమానందం సొంత నిధులు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఇంత పెద్ద ఎత్తున శివరాత్రి ఉత్సవాలు నిర్వహించడం మొదటి సారి అన్నారు. చైర్మన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మతసామరస్యంగా అందరూ కలిసి ఎలాంటి సంఘటనలకు చోటు లేకుండా విజయవంతం చేయడం గొప్పద న్నారు. ఇంతటి కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులు అధికారులు పాత్రికేయులు కమిటీ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం కమిటీ సభ్యులు అధికారులను ప్రజాప్రతినిధులను పూలమాల లో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదినారాయణ డాక్టర్ రాజకుమార్ ముస్లిం మత పెద్ద హబీబ్ సబ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ అంజన్ రెడ్డి రవీంద్ర చంద్రశేఖర్ రెడ్డి ఈరన్న ఆనంద రెడ్డి బోర్లు అంజన్ రెడ్డి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

## రైతు భరోసా నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలం లోని కొర్తి కోట గ్రామంలో నూతన సచివాలయ భవనాన్ని రైతు భరోసా కేంద్రం ఆరోగ్య ఉప కేంద్ర భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి బుధవారం ప్రారం భించారు. అలాగే గొల్లపల్లి గ్రామం నందు నూతనంగా నిర్మించిన అంగన్వాడి కేంద్ర భవనాన్ని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి ప్రారంభించారు. చిన్నారులకు అందుబాటులోకి భవనాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా నే చిన్నారులతో ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్ధారెడ్డి ముచ్చటించి గోరు ముద్ద ను చిన్నారులకు తినిపించారు. అనంతరం చీకటిమాని పల్లి గ్రామానికి చేరుకొని సచివాలయ ఆర్ బి కే వెల్నెస్ కేంద్ర భవనాలను ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి ప్రారంభించారు. అలాగే మండలంలోని కొక్కంటి గ్రామంలో 80 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, ఎంపీటీసీ ఆదినారాయణ గంగప్ప నాయు డు, హేమశేఖర్ రెడ్డి, చిదానంద రెడ్డి, ప్రసాద్ నాయుడు నాగ ముని, అధికారులు ఎంపీడీవో పూల నర్సింలు, ఈవోపీఆర్డి ఆనందయ్య, వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్, ఐసిడిఎస్ పిడి, లక్ష్మీ కుమారి, సిడిపిఓ గంగ రత్నమ్మ, సూపర్వైజర్ లక్ష్మీదేవి, డాక్టర్ ధర్మరాజు, మండల వైఎస్ఆర్సిపి నాయకులతో పాటు ప్రజాప్రతిని ధులు, అధికారులు ,ఆర్.బి.కె, అంగన్వాడి ఆరోగ్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్యుపంక్చర్ క్లినిక్ ప్రారంభించిన డాక్టర్ మదన్కుమార్

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలోని కాలేజ్ రోడ్లో బుధవారం ఆల్ షిఫా న్యూరో థెరఫి ఆక్యు పంక్చర్ క్లినిక్, రజి యూనాని ఆయుర్వేద మెడికల్ను డాక్టర్ సీవీ మదన్కుమార్, డాక్టర్ జి. శంకరయ్యలు రిబ్బన్కట్ చేసి ప్రారంభించారు. కదిరిలో నూతనంగా ఈ క్లినిక్ సెంటర్ ప్రారంభించడం ఇక్కడి రోగులకు ఎంతో ఉపయోగ కరమని తెలిపారు. కార్యక్రమంలో పలువురు వైద్యులతోపాటు పట్టణ వాసులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం నందమూ రి నగర్ లోని పార్క్ లో విద్యార్థులు శ్రమ దానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముళ్ళ చెట్లు, చెత్త చదరం తొలగించి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పి సోమశేఖర్ మాట్లాడు తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే రోగాలు దరి చేరవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## 16 వరకు హస్తకళలపై ఎగ్జిబిషన్

**కదిరి, మేజర్ న్యూస్ :** శుభయశ్రీ శారీ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో హస్తకళల అభివృద్ధి కమీషనర్ సౌజన్యంతో పుట్టపర్తి లో ఆర్.వి. జానకి రామయ్య కల్యాణ మండపంలో హస్తక ళల ఎగ్జిబిషన్ ప్రారం భమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య ముఖ్య అతిథిగా డిసిహెచ్ హ్యాండీక్రాఫ్ట్ ఏడి సత్యమూర్తి హాజరయ్యారు. అయ న మాట్లాడుతూ, గ్రామీణ హస్తకళాకా రులకు ఇటువంటి ఎగ్జిబిషన్ లు చక్కటి మార్కెటింగ్ అవకా శాలు లభిస్తాయని అన్నారు. నిమ్మల కుంట లెదర్ పెప్పెట్ నేషనల్ అవార్డు గ్రహీ త కుల్లాయప్ప మాట్లా డుతూ మహిళా హస్తక ళాకారులు ఒక కంపెనీ స్థాపించి ఇలాంటి కార్యక్రమాలు చేయడం హర్షదాయ కమని అన్నారు. కంపెనీ చైర్ పర్సన్ పి.యశౌద మాట్లాడు తూ 6వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరు గుతున్న ఈ ఎగ్జిబి షన్ ను పుట్టపర్తి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో ప్రముఖ డిజైనర్ అశ్విన్ కుమార్, స్టేట్ అవార్డ్ యస్.కు ళ్లాయప్ప , హస్తకళాకారులు, బాల బ్రహ్మం, అలి,నిర్మల సుభా షిని , రమాదేవి, మల్లేశ్వరి ,శ్రీదేవి , ఎస్ బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

